


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం 30 ఏప్రిల్ 2025

పేజీలు 11


జాతీయ రహదారి పక్కన అమ్మేసిన ఆ సొసైటీ స్థలం ఇదే

# ‘సింధూర’(ం)పై ‘పల్లె’ మరకలు!

- నాడు రూ. 600 జీతగాడు... నేడు సొసైటీ ముసుగులో రూ.1000 కోట్లకు అధిపతి
- బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీలో అంతులేని అక్రమాలు
- యువ ఎమ్మెల్యేకి చెడ్డ పేరు తెచ్చేలా ‘పల్లె’ కోటరీ
- కుప్పలు తెప్పలుగా వెలుగులోకి భూ దందాలు
- ■ వాస్తవాలు బహిర్గతం చేస్తే మీడియాకు బెదిరింపులు

ఆ మాజీ మంత్రిని టచ్ చేస్తే మరెన్నో చీకటి కోణాలు




సొసైటీ కి చెందిన కళాశాల ఆటస్థలాన్ని ప్లాటుగా విభజించి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలు..

పేజీ 4



## పెద్దారెడ్డికి ఝలక్ ఇచ్చిన జెసి

**పెద్దవడుగూరు, మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు మండలం కండ్లగూడూరు గ్రామానికి చెందిన వై.ఎస్.ఆర్.సి.పి కార్యకర్త నాగిరెడ్డి విందుకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలువడంతో పెద్దవడుగూరు మండలం లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మునిసిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి కండ్లగూడూరు గ్రామానికి దాదాపు 50 వాహనాలలో భారీ ఎత్తున అనుచరులతో కండ్లగూడూరు గ్రామానికి చేరుకున్నారు. కండ్లగూడూరు గ్రామానికి చెందిన వై.ఎస్.ఆర్.సి.పి కార్యకర్త నాగిరెడ్డి ని పిలిపించి నువ్వు ఏ వై.ఎస్.ఆర్.సి.పి నాయకుడిని విందుకు పిలుచుకున్నా నాకు అభ్యంతరం లేదు, కేతిరెడ్డి పెద్దారెడ్డి ని పిలిస్తే మాత్రం నేను ఒప్పుకొను అని సున్నితంగా హెచ్చరించారు. అప్పటికే పెద్దారెడ్డి యాడికి మండలం నగరూరు గ్రామంలో ఉన్నాడని జెసి ప్రభాకర్ రెడ్డి తెలుసుకొని హుటాహుటిగా అనుచరులతో కలిసి నగరూరు కి బయలుదేరక విషయం తెలుసుకున్న పెద్దారెడ్డి అక్కడ నుంచి పోలీసుల సహాయంతో తిమ్మంపల్లి చేరుకున్నాడు. కండ్లగూడూరు గ్రామంలో జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దవడుగూరు మండల వై.ఎస్.ఆర్.సి.పి నాయకులకు మరియు కార్యకర్తలను ఉద్దేశిస్తూ “ ఏ వై.ఎస్.ఆర్.సి.పి నాయకుడిని పిలిచినా తనకు అభ్యంతరం లేదని కానీ

మిగతా 2లో




రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇలాఖా లో ఇది పరిస్థితి

కేస్ షీట్ అయిపోయిన పట్టించుకోని అధికారులు

# ఇదేమి సూపర్

వైద్య సేవలు దుర్భరం

పట్టించుకోని అధికార యంత్రాంగం

పనిచేయని లిఫ్టులు, నోరు మెదపని అధికార యంత్రాంగం

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో వైద్య సేవలు దౌర్భాగ్యంగా మారాయి. కనీస వసతులు కల్పించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. కనీసం లిఫ్టులు కూడా పనిచేయకుండా దాదాపుగా 15 రోజులు గడుస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల బాధలను పట్టించుకునే వారే లేక అక్కడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

ఎవరికి చెప్పాలన్న తమకు వైద్యం అందదేమోనన్న దౌర్భాగ్యమైన పరిస్థితి అక్కడ నెలకొంది. ఇంత వ్యవహారం కొనసాగుతున్న అధికారులలో మాత్రం ఎలాంటి చలనం రావడం లేదు.

### ఉన్నతాధికారి ఉన్న ప్రయోజనం లేదు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి



అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి ఇటీవల నూతనంగా ఓ ఉన్నతాధికారిణి నియమించారు. ఆమె కనీసం మౌలిక వసతు ల కల్పనలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉద్యోగులు ఆమె మాటను లెక్కచేయడం లేదంటూ ఎవరికి వారు కొట్లాటలు యుద్ధాలు చేసుకుంటూ ఆసుపత్రి వ్యవహారాన్ని

మిగతా 3లో



సమన్వయంతో పనిచేసి

## మున్సిపల్ అభివృద్ధికి కృషి చేద్దాం

మున్సిపల్ ప్యానల్ ఛైర్‌పర్సన్ హరిణి

- 2025-26 సంవత్సరానికి బడ్జెట్‌ను ఆమోదం తెలిపిన కౌన్సిల్
- ఎమ్మెల్యే కందికుంటకు కృతజ్ఞతలు తెలిపిన ప్యానల్ ఛైర్మన్ హరిణి

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** కదిరి మున్సిపాల్టీ అభివృద్ధి కోసం కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పరుచుకొందామని మున్సిపల్ ప్యానల్ ఛైర్‌పర్సన్ హరిణి పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ ప్యానల్ ఛైర్మన్ హరిణి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా.. కౌన్సిల్ ఆమోదం వేసింది. అనంతరం ఛైర్మన్ హరిణి మాట్లాడుతూ తనను మున్సిపల్ ప్యానల్ ఛైర్‌పర్సన్‌గా నియమించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఈ ఏడాది

మిగతా 4లో

## పెద్దారెడ్డి కి ఝలక్ ఇచ్చిన జెసి

▸▸ మొదటి పేజీ తరువాయి

కేతిరెడ్డి పెద్దారెడ్డి ని పిలిస్తే నేను స్వయంగా పిలిచిన వారి ఇంటికి వచ్చి కూచుంటాను" అని అన్నారు. వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు మీ పనులు మీరు చేసుకుంటున్నారు నాకు ఎలాంటి అభ్యంతరం లేదు , మీజోలికి నేను రాలేదు , రావలసిన పని లేదు , పెద్దారెడ్డి అనే వ్యక్తి గత 5 సంవత్సరాలు నామీద నా కుటుంబం మీద అనేక అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేశారు , అంతేకాకుండా ఎవరు లేని సమయం లో నా ఇంట్లోకి వచ్చి వెళ్ళాడు. గతంలో పెద్దారెడ్డి అనే వ్యక్తే ఓడినా , గెలిచినా ఫ్యాక్షన్ చేస్తా అని అన్నాడు కాబట్టే తాడిపత్రి ప్రజలు అతని మీద ఆగ్రహం తో ఉన్నారు , ప్రస్తుతం తాడిపత్రి ప్రశాంతంగా ఉంది , అలాంటి తాడిపత్రిలో ఫ్యాక్షన్ చేస్తా అన్నవాడిని రప్పించి ఫ్యాక్షన్ చేసి ప్రశాంతతకు భంగం కలుగుతుంది అంటే ఒప్పుకోము అని చెప్పారు .

## ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ



కనేకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ దేవాలయము నందు సోమవారం నుండి మూడు రోజులపాటు వివిధ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఈ పూజా కార్యక్రమంలో రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా మూల మంత్ర జపములు. అభిషేకం నవగ్రహవాస్తు హెూమం మహా మంగళహారతి సాయంత్రం మహా స్నాపనం 108 కలిశాలముతో అభిషేకములు గ్రామోత్సవము పుష్పాదివాసము నవగ్రహవాస్తు హెూమం శ్రీరామ యజ్ఞము షయాదివాసము తదితర పూజలు నిర్వహించినట్లు ఆలయ పెద్దలు తెలిపారు.

## ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి సహకారంతో పాల్తూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో మే 1వ తేదిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి సహకారంతో కర్నూలులో సుశీల నేత్రాలయ, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీల ఆధ్వర్యంలో సచివాలయం నందు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. వైద్య శిబిరం నందు కంటి పరీక్షల కొరకు వచ్చేవారు హెల్త్ కార్డు, ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని రావాలని కంటి ఆపరేషన్ కు వెళ్లేవారు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి కంటి ఆపరేషన్ ఉచితంగా నిర్వహిస్తారని ఒక జత బట్టలు, ఒక బెడ్ షీట్ తప్పనిసరిగా తీసుకుని రావాలని ఈ అవకాశాన్ని అవసరమున్నవారు వినియోగించుకోవాలని కార్య నిర్వాహకులు మాలింగ, రామకృష్ణ, పుండుకూరు సుంకన్న, శ్రీనివాసులు మంగళవారం విలేకరులతో తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

హెచ్చరించిన అర్బన్ సీఐ జయానాయక్



రాయదుర్గం, మేజర్ న్యూస్: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని. చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ జయానాయక్ హెచ్చరించారు. పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో కర్నాటక మద్యం విక్రయిస్తున్న రామాపురం రమేష్ ను మంగళవారం పట్టుకుని, నిందితుడి నుండి 14 హేవర్డ్స్ చీర్స్ మరియు కర్నాటక టెట్రాపాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే మండల పరిధిలోని చదం గొల్లలదొడ్డి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాట రాయుళ్లను పోలీస్ సిబ్బంది ద్వారా అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.20 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని కోర్టులో హాజరు పరచినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం ఇచ్చి, సమాజ హితం కోసం సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

# సజావుగా దేవాలయ భూముల బహిరంగ వేలం

**దేవదాయ శాఖకు అదనంగా సమకూరిన ఆదాయం రూ.1 లక్ష 81వేలు**

**: సమూహ దేవాలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలోని రాగులపాడులో వెలసిన శ్రీ రామేశ్వర, ఆంజనేయ, అహెూబిలేశ్వర దేవాలయాలకు చెందిన భూములకు బహిరంగ వేలం నిర్వహించగా గతం కన్నా రూ.1,81,000లక్షల అదనపు ఆదాయం సమకూరిందని సమూహ దేవాలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. మంగళవారం ఈవో అంగదాల కృష్ణయ్య ఆలయ భూముల వేలం వివరాలను వెల్లడించారు. ఈవో పీ దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో గ్రామంలోని దేవాలయ ఆవరణంలో కౌలుకు ఏడాది కాల పరిమితికి ( 2025 మే 1 నుంచి 2026 మార్చి 31వ తేదీ వరకు ) బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 45.51 ఎకరాల భూమికి బహిరంగ వేలం నిర్వహించగా మొత్తం రూ 3,40,500 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు, గతంలో వేలం నిర్వహించగా రూ.1,59, 500లు ఆదాయం మాత్రమే సమకూరిందని, ఈ దఫా వేలం పోటా పోటీగా జరగడంతో గతం కన్నా ఈసారి అదనంగా రూ.1లక్ష81వేల ఆదాయం కలిసి వచ్చిందని ఈవో అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, దేవస్థాన సిబ్బంది, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశం రసాభాస

**అజెండాలోని సమస్యలు పరిష్కరించండి**

**అధికారులు, కౌన్సిలర్లు మధ్య వాగ్వాదం**



గుత్తి, మేజర్ న్యూస్ : అజెండా చదవడం కాదు సమస్యలు పరిష్కారించడం లో దృష్టి పెట్టండి, సమావేశాలు జరుగుతునే ఉన్నాయి తప్ప సమస్యలు పరిష్కరించడంలో ఆధికారులు పూర్తి గా విఫలం అయ్యారని కౌన్సిలర్లు మండిపడ్డారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు మునిసిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బి ఆధ్వర్యంలో మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా అధ్యక్షతన మంగళవారం జరిగిన సాదారణ సర్వసభ్య సమావేశం రసాభాస గా కొనసాగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వెంకట సుబ్బయ్య, వరధరాజులు, శివ అరవింద్ తదితర వార్డులలో రహదారి గుంతల మరమ్మతులు, పారిశుధ్యం, తాగునీటి ఎద్దడి నివారణ వంటు సమస్యల పరిష్కారం కాలేదని అరోపించారు. అంతేకాకుండా ఆధికారులు వార్డులో పర్యటన సమయంలో సంబందిత కౌన్సిలర్లుకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ వ్యవహరిస్తున్న తీరు పై అధికారులతో వాగ్వాదం దిగారు. కౌన్సిలర్లు కు విలువ లేనప్పుడు సమావేశాలు ఎందుకు అని మండిపడ్డారు. గతంలో కౌన్సిల్ సమావేశంలో తేలిపిన సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆధికారులపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఇ టౌన్ ప్లానింగ్ ఆధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఐసిడియస్ పీడీ యమ్ నాగమణి ఆదేశాల ప్రకారం మంగళవారం జిల్లా బాలల పరిరక్షణ సంస్థ నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి గుంతకల్లు పట్టణంలోని ధోనిముక్కల రోడ్డు ఇందిరమ్మ కాలనీ నందు మరియు 60 ఫీట్ రోడ్ అంగన్వాడి 2 నందు కిశోర బాలికలు మరియు పిల్లల తల్లిదండ్రులు కిషోరి వికాసంలో భాగంగా వేసవి సెలవులలో పిల్లలు మరియు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాగ్రత్తల్లో భాగంగా పిల్లలను చెరువుల దగ్గరకి, కుంటల దగ్గరకి, బావుల దగ్గరకి పంపకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు బాలల హక్కులు మరియు బాల్య వివాహాల పైన గురించి అవగాహన కల్పించడం అయినది. బాలల హక్కులు, బాల్యవివాహాలు నిరోధం, మరియు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించడం కల్పించారు. మున్సిపాలిటీకి సంబంధించిన బి శ్రీదేవి సూపర్వైజర్ మాట్లాడుతూ మంచి స్పర్శ చెడు స్పర్శ గురించి 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు ప్రతి ఇంట్లో ప్రతి పిల్లవాడికి మరియు అమ్మాయిలకు కచ్చితంగా నేర్పించాలని, మాయ మాటలు చెప్పి అమ్మాయి పైన గానీ, అబ్బాయి పైన గాని ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన లేదా శారీరక హింసకు మానసిక హింసకు గురైన ఫోక్సో చట్టం ప్రకారం శిక్ష పడుతుందని తెలిపారు. అలాగే తల్లి తండ్రి ఇద్దరు లేని పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు 4వేల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి మరియు సూపర్వైజర్ బి శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ రేష్మ, సునీత, రాణి, మెహరాజ్, సరోజ, హేమలత మరియు హెల్పర్ భారతి, మహేశ్వరి, మరియు కిశోర బాలికలు, తల్లిదండ్రులు మరియు గర్భవతులు బాలింతలు సంఘం లీడర్లు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

పుట్లూరు, మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేద ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ 9వ విడతగా మంజూరైన రూ. 21,71,375 విలువైన చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తన క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ సహాయంతో అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలియజేశారు.

## ఏపీ ఈసెట్ కు సర్వం సిద్ధం..

**మే 6న ఈసెట్ పరీక్షలు**

**14 విభాగాలు.. 35,187 దరఖాస్తులు..**

**46 పట్టణాలు.. 110 పరీక్షా కేంద్రాలు..**

**హైదరాబాద్ లో ఒక కేంద్రం నిర్వహణ**

**వివరాలు వెల్లడించిన ఏపీ ఈసెట్ చైర్మన్, జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు**



అనంతపురం విద్య మేజర్ న్యూస్

ఏపీ ఈసెట్ 2025 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఏపీ ఈసెట్ చైర్మన్, జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎంతో పగడ్బందీగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తప్పిదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 35,187 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 14 విభాగాలకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం 46 పట్టణాల్లో 110 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతా యన్నారు. అందులో హైదరాబాదులో ఒక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 గంటలకు పరీక్షలు ఆరంభం అవుతాయి. విద్యార్థులు ఉదయం 7.30 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మధ్యాహ్నం 2 గంటలకు జరిగే పరీక్షకు విద్యార్థులు మధ్యాహ్నం 12.30 గంటలకే కేంద్రానికి చేరుకో వాలన్నారు. ఒక్కనిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదన్నారు. హాల్ టికెట్ లు 1వ తేదీ నుంచి వెబ్సైట్లో అందుబాటులో ఉంటాయన్నారు. హాల్ టికెట్, దరఖాస్తు ఫారం, పెన్ను, ఏదైన గుర్తింపు కార్డు తప్పని సరిగా విద్యార్థులు తీసుకొని పరీక్షకు హాజరుకావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని తెలియజేశారు. కంప్యూటర్ ఆధారితంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామ న్నారు. పాత్రికేయుల సమావేశంలో జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, కన్వీనర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# ఇదేమి సూపర్

▸▸ మొదటి పేజీ తరువాయి

రోడ్డుకీర్చారటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటితోపాటు కనీస సౌకర్యాల ను కల్పించడంలో ఆమె ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేసిందంటూ విమర్శిస్తున్నారు. ఆసుపత్రికి ఆయా ప్రత్యేక రోజులలో తీవ్ర అవస్థల తో కూడిన రోగులు ఆసుపత్రికి చేరుకుంటూరు. వారు మొదటి ఫ్లోర్ నుంచి నాలుగవ ఫ్లోర్ వరకు వెళ్లేందుకు లిఫ్ట్ లేకపోతే కనీసం వెళ్లలేని పరిస్థితి వారిది. కానీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 15 రోజుల నుంచి కనీసం ఒక్క లిప్టు కూడా పనిచేయకుండా ఉన్నప్పటికీ అధికార యంత్రాం గం మాత్రం వాటిని మరమ్మతు చేసేందుకు ఎలాంటి చొరవ చూపలేదు. దీంతో ర్యాంప్ మార్గాన తీసుకెళ్లేందుకు అక్కడి సిబ్బంది తీవ్ర జాప్యం చేస్తు న్నారు. దీంతో అక్కడికి వచ్చే రోగుల సమస్యలు వర్ణనాతీతంగా మారాయి.

**నీటి కానకు వీల్ చైర్**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యానికి ఈ వ్యవహారమే నిదర్శనం. మంగళవారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అక్కడ విధులు నిర్వహించే ఓ సిబ్బంది నీటి కాన్ తీసుకువచ్చేందుకు ఎంతో నిర్లక్ష్యంగా రోగులకు వాడే వీల్ చైర్ లో దానిని తీసుకువచ్చింది. ఇలాంటి వ్యవహారాలతో వీల్ చైర్ మరమ్మతుకు గురవడంతో వాటిని రిపేర్ చేయకుండా మూలన పడేసే సంఘటనలు ఇటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనూ, అటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనూ తరచూ కనిపిస్తుంటా యి. అయినా అధికార యంత్రాంగంలో మాత్రం ఇవేమీ కనిపించడం లేదని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటికి తోడు అక్కడి సిబ్బంది ఇష్టానుసారం వ్యవహారంతో రోగుల అవస్థలు ఎవరికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.




**కేస్ షీట్ లేక వారమైంది..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే రికార్డు రూములో ఉన్న కేస్ షీట్లను తీసుకు వెళ్లేందుకు అక్కడి సిబ్బంది ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారంటే.... వారికి ఓపిక లేక వారం రోజుల నుంచి బయట నుంచి కొనుగోలు చేసిన పుస్తకాలలో వారికి కేస్ షీట్ నమోదు చేస్తున్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉండడంపై అధికారుల నిర్లక్ష్యం వారి దౌర్భాగ్యమైన పరిస్థితికి ఈ అంశమే ప్రధాన నిదర్శనం అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేసి ఎవరికి వారు యమునా తీరుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కనీసం కేస్ షీట్ లేని దౌర్భాగ్యమైన పరిస్థితి కూడా వారికి తెలియదంటే ఇంతకంటే దుర్భరమైన పరిస్థితి మరొకటి ఉంటుందా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ దౌర్భాగ్యమైన పరిస్థితిని మార్చుకొని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి చొరవ చూపాలని కోరుతున్నారు.

## గ్రంథాలయాల ఉపయోగం విజ్ఞానాన్ని పెంచుకోవడం



తాడిపత్రి మేజర్ న్యూస్ : గ్రంథాలయాల ఉపయోగం తో విజ్ఞానాన్ని పెంచుకోవడం అని గ్రంథాలయాధికారి బి. రవికుమార్ నాయుడు అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో విజ్ఞాన శిక్షణ శిబిరాల సందర్భంగా 2వ రోజు మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు కథలు చెప్పించడం మరియు డ్రాయింగ్ నేర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనము అలవాటు చేసుకోవాలని అందువల్ల బాష పై పట్టు' విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ వీరారెడ్డి , పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు పి సత్యప్రసాద్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని బ్రాహ్మణపల్లి తాండ, రమనేపల్లి గ్రామాలలో ఉపాది హామి పనులను అలాగే శ్రీరంగాపురం గ్రామంలో సచివాలయంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో ఉపాధి హామీ కూలీలకు పీఎం ఎస్బిఐ ఇన్సూరెన్స్ గురించి చేసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అలాగే శ్రీరంగాపురం సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది అందరూ సమయ పాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని సమస్యలను తీర్చాలన్నారు. అలాగే శ్రీరంగాపురం గ్రామంలో ఉపాధి పనుల గురించి ఆరా తీసి, పశువుల నీటి తొట్టల నిర్మాణాలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీ ఓ మురళి కృష్ణ, పంచాయతీ సెక్రెటరీ శ్రీరాములు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తిప్పేస్వామి, లక్ష్మణ్ మరియు మేట్స్ పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక కౌలు రైతు ఆత్మహత్య



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన తలారి జయరాముడు (54 )అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు గంగవరం గ్రామానికి చెందిన జయరాముడు గత 10 సంవత్సరాలుగా మహమ్మద్ షరీఫ్ చెందిన 12 ఎకరాల మామిడి తోట కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడని. పంట దిగుబడి సరిగ్గా రాక సుమారు పది లక్షల అప్పుకు వడ్డీలు కట్టలేక భార్య శారదమ్మతో బాధపడేవాడని, ఈ సంవత్సరం కూడా పంట దిగుబడి సరిగా రాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది సోమవారం మధ్యాహ్నం తన తోటలోని మామిడి పంటకు కొట్టే పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిగా భార్య, బంధువులు కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా డాక్టర్ పరీక్ష చేసి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## బాలికల హక్కులను పరిరక్షణకు పాటుపడదాం

### బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం - సిడిపిఓ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బాలికల హక్కులు పరిరక్షణ కోసం, బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎంఆర్సి కార్యాలయం నందు కిషోరి వికాసం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం సిడిపిఓ శ్రీదేవి ఏసీడీపీఓ ఎల్లమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మే 2 నుంచి 10 వరకు జరిగే వివిధ కార్యక్రమాలపై అంగన్వాడీలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బాలికల సమిష్ఠ పరిచయం, విద్య కెరీర్ మార్గ దర్శకత్వం, నైపుణల ప్రాముఖ్యత, కౌమార బాలికల నాయకత్వ సాధికారిత, రుతు క్రమ పరిశుభ్రత నిర్వాహణ ,లైంగిక విద్యపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అనంతరం కిషోరి వికాసం పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ అరుణ, సురేఖ, బివీసీ కల్పన, అంగన్వాడి వర్కర్స్ జిఎంఎస్ కే లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణంలో ని జంగాల కాలనీకి చెందిన విజయ్ 30 సం అనే యువకుడు బెంగుళూరు అసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు బంధువులు తతెలిపారు. గత ఇరవై రోజుల క్రితం మండలంలోని జక్కల చేరువు గ్రామ సమీపంలో ద్వీచక్ర వాహనం అదుపు తప్పి క్రింద పడటంతో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే గాయపడిన యువకున్ని మెరుగైన చికిత్స నిమిత్తం బెంగుళూరు అసుపత్రిలో చేర్పించగా చికిత్స పోందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

## రైల్లో దొంగలు బీభత్సం

### 30తులాలు బంగారం నగదు చోరీ




గుత్తి, మేజర్ న్యూస్ : గుత్తి రైల్వే స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి రాయలసీమ ఎక్స్ ప్రెస్ రైల్లో దొంగలు భీభత్సం సృష్టించారు. స్టేషన్ లోని మైన్ లైన్ అందుబాటులో లేక రాయలసీమ ఎక్స్ ప్రెస్ రైలును సిగ్నల్ పాయింట్ నిలిపివేశారు వాటిని గమనించిన దుండగులు రైలు బోగీల్లోకి చోరబడి మహళ ప్రయాణికుల బంగారంతో పాటు నగదును చోరి చేసినట్లు సమాచారం. సుమారూ 30తులాలు బంగారం నగదు ఉండవచ్చుని అంచనా జరిగిన సంఘటన గుత్తి రైల్వే పోలీసులు తెలపగా తిరుపతి రైల్వే స్టేషన్ లో ఫిర్యాదు చేయమని చేప్పడంతో బాదితులు తిరుపతి రైల్వేస్టేషన్ లో పిర్యాదు చేసినట్లు గుత్తి రైల్వే పోలీసులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి వుంది.

## బాల్య వివాహాల వలన అధిక అనారోగ్య సమస్యలు

### బాల్య వివాహాలపై అవగాహన



శింగనమల, మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం ఎల్ బి కాలనీ లోని కమ్యూనిటీ హాల్ నందు డాక్టర్ తేహరున్నిస ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై, లింగ వివక్షత నిర్మూలన పై అవగాహన కార్య క్రమం జరిగినది. ఈ కార్యక్రమం నందు హై రిస్క్ మరియు సాధారణ గర్భవతులకు అవగాహన కల్పించడం జరిగింది. అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని చెప్పడం జరిగింది. అలాగే పర్వీన్ హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల వివాహ వయసు తప్పనిసరిగా 18సంవత్సరాలు పూర్తి కావాలని, అలాగే అబ్బాయి వయసు 21 సంవత్సరాలు పూర్తి కావాలని, అలాగే ఆడపిల్లలు, మగపిల్లలు సమానమేనని, ఇద్దరిలో ఎవరు ఎక్కువ, తక్కువ కాదని, అలాగే బాల్య వివాహాలు జరగరాదనీ, ఆడపిల్ల కు 18 సం. రాల లోపు వివాహం చేయరాదనీ ఇది చట్టరీత్యా నేరమని మాతృమరణాలు, శిశువు మరణాలు జరుగుతాయని, తల్లి బిడ్డలకు ఆరోగ్య పరంగా క్షేమం కాదని, చిన్నావయసులో గర్భధారణ చాలా ప్రమాదని తెలిపారు, అలాగే గర్భవతులందరు రక్తహీనత లోపంతో ఉండరాదనీ, ప్రతి ఒక్కరు పౌష్టికారం తీసుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ మోహన్ రావు ఎస్ పర్వీన్ హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్ వైజర్ జానీ రాజు, ఆరోగ్య కార్యకర్త లక్ష్మీదేవి, ఆనంద్ మహిళా పోలీస్ త్రైలోక్య, అంగన్వాడీ కార్యకర్త శంకరమ్మ, ఆశాలు రమాదేవి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీకి నేడు తుది గడువు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్ధిదారులకు ఈ కేవైసీ చేయించుకోవడానికి నేటితో గడువు పూర్తవుతుందని తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా తెలిపారు. పట్టణంలోని పలు రేషన్ దుకాణాల్లో నిర్వహిస్తున్న ఈ కేవైసీ కార్యక్రమాన్ని తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కేవైసీ చేయించుకొని లబ్ధిదారులు ఈ నెల 30 ( నేడు ) బుధవారం సాయంత్రం లోపు చేయించుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల జాబితా సంబంధిత రేషన్ డీలర్, వీఆర్వో, పౌరసరఫరాల ఉప తహసిల్దార్ వద్ద ఉంటుందని తెలిపారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మా క్లయింటు అయిన చింతలపల్లె సూర్యనారాయణ రెడ్డి, తండ్రి చింతలపల్లె రామిరెడ్డి తాడిపత్రి గన్నేవారి పల్లి పంచాయతీ, అనువారి పేరుమీదట గల ఒరిజినల్ విక్రయ పత్రము Bearing No: 13995/2024 కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ ఒరిజినల్ పత్రాలు Bearing No: 4321/2012 dt 30-07-2012 మా క్లైంట్ దారుడు ఇల్లు మారేటప్పుడు మిస్ ప్లేస్ అయినది. ఆ విషయంగా రాజశ్రీ తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ నందు 23-04-2025వ తేదీన ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఫిర్యాదు TAMLD012500521204 గా నమోదు అయినది. అందువలన సదరు లింక్ డాక్యుమెంట్ పత్రము ఎవ్వరికైనను లభించిన యెడల మాకుగాని, మా కక్షిదారునికి గాని అందజేయవల్సిందిగా కోరుచున్నాము.

విషయం తెలియ పరవవలసిన నంబర్లు 9848225345- చింతలపల్లె సూర్యనారాయణ రెడ్డి 9440985436, మనుల్ల కృష్ణమోహన్

ఇట్లు

ఎం. కృష్ణమోహన్. M.A.B.L న్యాయవాదులు. తాడిపత్రి-515411




# సమన్వయంతో పనిచేసి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేద్దాం

▸▸ మొదటి పేజీ తరువాయి

కాలంలో కదిరి మున్సిపాల్టీ అభివృద్ధికి ఐకమత్యంగా పాటు పడుతామని సూచించారు. అలాగే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి మున్సిపాల్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలియజేశారు. కౌన్సిలర్ కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ సీఆర్సీ క్లబ్‌కు రూ. 9.80లక్షలు బడ్జెట్ నందు ప్రవేశపెట్టడం జరిగిందని, అయితే సీఆర్సీ క్లబ్ ప్రైవేటు ప్రాపర్టీ అని, మున్సిపల్ నిధులు ఎలా కేటాయిస్తారంటూ మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించారు. ఇటీవల కాలంలో గత ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని చెబుతూ పట్టణ వాసులతో ఇంటి పన్నులు, ఇతర పన్నులను ముక్కు పిండి వసూలు చేశారని, ఇలా వసూలు చేసిన సొమ్మును ప్రైవేటు ప్రాపర్టీకి ఎలా వెచ్చిస్తారని సమావేశంలో ఆయన ప్రశ్నించారు. ఇదే అంశంపై మెజార్టీ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలపగా.. చైర్‌పర్సన్ ఆ అంశాన్ని ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. కౌన్సిలర్లు ఎంఎన్ ఫయాజ్, సీఏ ఇస్మాయిల్‌లు మాట్లాడుతూ పట్టణంలోని దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, సాయంత్రం, రాత్రివేళలో పట్టణంలోని అన్ని వార్డులలో ఫాంగింగ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే వీధులలో చెత్త పేరుకుపోతోందని, ఇప్పటికే చెత్తను తరలించే వాహనాలు మరమ్మత్తుకు వచ్చాయని, వాహనాలకు మరమ్మత్తులు చేయడంతో పాటు చెత్త నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కూర గాయల మార్కెట్ వద్దనున్న మున్సిపల్ కాంప్లెక్స్, గాంధీ స్కూల్ వద్దనున్న కాంప్లెక్స్‌కు సంబందించి అద్దెలకు ఇచ్చే విషయమే వాయిదా వేయడం జరిగింది. కౌన్సిలర్ అల్లాముస్తఫా మాట్లాడుతూ 24వార్డులో అక్రమంగా ఓ బిల్డింగ్ నిర్మిస్తున్నారని, ఆ అక్రమ కట్టాడాన్ని నిలుపుదల చేయాలని కమిషనర్‌ను డిమాండ్ చేశారు. సమావేశం ముగిసిన అనంతరం పలువురు కౌన్సిలర్లు ప్యానల్ మున్సిపల్ చైర్‌పర్సన్ హరిణికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

# గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు ఈగల్ టీంను ప్రవేశపెడుతున్నాం..

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు టీఎస్ చేతన్ పేర్కొన్నా రు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖలతో జాయింట్ ఆపరేషన్ నిర్వహించాల న్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా చేసే వారికీ వేసే శిక్షలు గురించి అందరికీ తెలిసేలా ఫ్లెక్సీల ను ఏర్పాటుచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆదేశించారు. విద్యా సంస్థలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించా లన్నారు. విద్యా సంస్థలలో మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఈగల్ టీమ్ ని ప్రవేశపెట్టడం జరుగుతుందని, అందుకు సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రూపు మాపడమే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా మీదుగా రవాణా జరుగకుండా అన్ని శాఖలు చర్యలు చేపడుతున్న ట్లు చెప్పారు. లారీలు, బస్సులు, రైలు ద్వారా రవాణా చేస్తున్నవారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రవాణా చేస్తున్న వారితో పాటు వారి కుటుంబ నేపథ్యాన్ని పరిశీలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. అవసరమైన చోట స్నిఫర్ డాగ్స్, చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు.

# 'సింధూర'(ం)పై 'పల్లె' మరకలు!!

ఆమె అత్యంత మేధావి. ఏ సమయంలో ఎలా వ్యవహరించాలో బాగా తెలుసు. కుటుంబపరంగా... విద్యాపరంగా ఓ అత్యున్నత స్థాయి నుండి వచ్చింది. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయ అరంగేట్రం చేసింది. అందరూ ఊహించినట్లుగానే 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం యువతకు పెద్దపీట వేయడంతో పుట్టపర్తి నియోజకవర్గంలో ఆ యువ సింధూరానికి ఎమ్మెల్యే టికెట్ లభించింది. ఆమె మంచితనం, ప్రజలకు సేవ చేయాలన్న ధృడ సంకల్పం ముందు... ఎన్నికల రణక్షేత్రంలో తలపండిన రాజకీయ నేతలు సైతం ఓటమి చవిచూశారు. ప్రజాశీస్సులతో పుట్టపర్తి ఎమ్మెల్యేగా పల్లె సింధూర రెడ్డి ఎన్నికయ్యారు. అప్పటినుంచి కూటమి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజా సంక్షేమం కోసం సద్వినియోగం చేస్తున్నారు. రెట్టింపు స్థాయిలో మంచితనం, సామాజిక సేవ, ప్రతిభతో పుట్టపర్తి ప్రాంత అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఆ మంచి సింధూరం పై పల్లె మరకలు పుట్టపర్తిలో పల్లె.. అదే అదే ఈ కథనంలో మేము చెబుతున్న మాజీ మంత్రి కాకముందు సామాన్య ఉపాధ్యాయుడు గా తన జీవన ప్రస్థానం ప్రారంభించిన పల్లె రఘునాథ్ రెడ్డి ప్రస్థానమే. అప్పట్లో పల్లె కూడా ఉపాధ్యాయుడుగా ఒక బ్రాండ్. తన అమూల్యమైన విద్యా బోధనతో ఎందరికో ఆదర్శంగా నిలిచాడు అంటే మీరు నమ్ముతారా... అదే నిజం ఆయన ఎస్ఎస్ బిఎన్ కళాశాలలో రాజకీయాల్లోకి రాకముందు రూ, 600/- వేతనానికి పని చేశాడు. బతుకు జీవుడా అంటూ పొట్ట నింపుకునేందుకు బడిపంతులుగా పనిచేశారు పల్లె. అయితే ఆ తర్వాత రాజకీయాల్లోకి వెళ్లిన మరుక్షణమే ప్రజలకు సేవయేమో కానీ ఆస్తులను అదే అక్రమాస్తులను బాగా సేవ్ చేసుకుంటూ వచ్చాడన్న బహిరంగ విమర్శలు లేకపోలేదు. ఆయన రాజకీయాల్లో ఉండి సంపాదించిన ఆస్తులు రూ. 1000 కోట్లకు పైగానే అన్నదే ప్రస్తుతం అసలు టాపిక్. రాజకీయాల్లోకి ప్రవేశించి ఆర్థిక అధిపతిగా ఎదిగాడన్న ఆరోపణలు ప్రస్తుతం పల్లెను వెంటాడుతున్నాయి. అది కూడా సొసైటీ ( బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ) ముసుగులో భూముల క్రయ,విక్రయాలు, హద్దులు లేని ఆగడాలతో బో" వ్యాపారం చేశాడన్న వాస్తవాలు కొద్దికొద్దిగా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. పల్లె వాస్తవ చీకటి కోణాలను ఏ మీడియా కూడా నిశిత పరిశీలన చేయని కారణంగా సొసైటీ ముసుగులో సాగిన ఆ చీకటి వ్యవహారాలు వెలుగు చూడలేదు. ప్రస్తుతం ఆ వాస్తవాలనే కూటమి ప్రభుత్వానికి, స్థానిక పుట్టపర్తి ప్రజలందరికీ తెలిసేలా వెలుగులోకి తెస్తుంది "మేజర్ న్యూస్". ఆ మంచి సింధూరం పై పల్లె మరకలు పల్లె అదే అదే ఈ కథనంలో మేము చెబుతున్న మాజీ మంత్రి కాకముందు సామాన్య ఉపాధ్యాయుడు గా తన జీవన ప్రస్థానం ప్రారంభించిన పల్లె రఘునాథ్ రెడ్డి కారణంగానే ప్రస్తుత పుట్టపర్తి యువ ఎమ్మెల్యే సింధూరం పై భో మరకలు పడుతున్నాయి. ఇది 'మేజర్ న్యూస్ ' స్వతహాగా చెబుతున్న మాటలు కాదు ఆమంచి సింధూరం పై పల్లె పల్లెలోనూ భో"మరకలను అంటుకుంటున్నాయి అన్న చర్చ సొంత తెలుగుదేశం పార్టీ వర్గాల్లోనే జోరుగా నడుస్తుంది.. యంగ్ డైనమిక్ ఎమ్మెల్యేగా అనతి కాలంలోనే పల్లె సింధూరమ్మ పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల ప్రేమను, అభిమానాన్ని చోర గొంటు మునుముందుకు సాగుతుంటే పల్లె మామ చేస్తున్న పనులు ఆ ప్రాంత ప్రజలకు, కూటమి పార్టీలోని పలువురు శ్రేణులకు, ప్రస్తుత ఆ డైనమిక్ యువ ఎమ్మెల్యే కు సైతం తల భారంగా మారిందని ఇదే విషయాన్ని పలువురు కూటమి శ్రేణులు టిడిపి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారని విశ్వసనీయ సమాచారం. నేరుగా ఆ ప్రాంతపు కూటమి మరికొందరి శ్రేణులు యువనేత నారా లోకేష్ దృష్టికి కూడా పల్లె భూ" దాహాన్ని , దౌర్జన్యాలను, యువ ఎమ్మెల్యే వద్దకు చేరుకున్న పల్లె కోటరి చేస్తున్న ఆగడాలను గోప్యంగా చేరవేసి కాపాడాలంటూ పలువురు పల్లె బాధితులు మొరపెట్టుకున్నట్లు సమాచారం. పల్లె భూ మోసాలను వెలుగులోకి తెచ్చి బాధితులకు అండగా నిలిచే మీడియా సోదరులను సైతం బెదిరింపులకు ఆ పల్లె బహటంగానే దిగుతున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### సొసైటీ ముసుగులో కళాశాల ఆటస్థలం అమ్మేశాడోచ్ !

సొసైటీ అంటే కేవలం సేవ మాత్రమే చేయాలి. సేవ్ చేయకూడదు అన్న ఆలోచన ఆ పల్లెకు ఎందుకు రాలేదు. అసలు ఆయన చెబుతున్న బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీలో సభ్యులు ఎవరు. ఎప్పుడు స్థాపించారు. స్థాపించినప్పుడు ఉన్న సభ్యులు ఎవరు, ప్రస్తుత సభ్యులు ఎవరు, ఈ సొసైటీ కి ఉన్న ఆస్తులు ఎంత, చేస్తున్న సేవలు ఏంటి, ఆ సేవలు ఎప్పుడెప్పుడు చేశారు, సొసైటీ ముసుగులో చేసిన భూదంధాల వివరాలను మరో కథనంలో వివరిస్తాము.

### ఎడ్యుకేషన్ సొసైటీ ముసుగులో చేసిన భూదంధాలలో మచ్చుకు ఒకటి పరిశీలిస్తే...

ముదిగుబ్బ సమీపంలోని జాతీయ రహదారికీ అనుకొని సర్వే నంబర్ 824 బి 2బిలో 2.60 ఎకరాలు, 848లో 1.14 ఎకరాలు మొత్తంగా 3.74 ఎకరాలను కలెక్టర్ ఎన్ ఓ సి తో ఎంచక్కా రూ. 39 లక్షలకు అమ్మేశాడు సొసైటీ భూమిని. అది అప్పట్లో అక్కడి ఓ కళాశాలకు సంబంధించిన ఆట స్థలం అని తెలిసింది. ఏ స్థలం అయితే అప్పట్లో సొసైటీ ముసుగులో చేసుకున్నాడు ఆ స్థలాన్ని మన పల్లె ప్లాట్లుగా విభజించి అమ్మేశాడంట. మరి ఈ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీలోని ఆ సభ్యులుగా చెప్పబడుతున్న సరస్వతీ, కమలమ్మ, మాధవీలత, గంగిరెడ్డి లకు తెలుసా? అసలు వీరిని ఎవరైనా చూశారా.. సొసైటీ చేపట్టే కార్యక్రమాల్లో వీరెప్పుడైనా పాల్గొన్నారా పాల్గొని ఉంటే ఆ చిత్రాలు, వీడియోలు ఎక్కడ అన్నదే ప్రశ్నాస్త్రాలుగా మారి పల్లె అక్రమ ఆస్తులకు కేంద్ర ఇంటెలిజెన్స్, ఐటి ఉచ్చు బిగుసుకుంటుందా అన్న వాదనలు లేకపోలేదు. ఎడ్యుకేషన్ సొసైటీ ముసుగులో పల్లె చేసిన భూదందాలను ఒక్కొక్కటి బెదిరింపులకు భయ పడకుండా 'మేజర్ న్యూస్' వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తుందని ఇందుమూలంగా పాఠకులకు సవినయంగా తెలియజేస్తున్నాము.

### సొసైటీ అంటే..?

సొసైటీ అంటే కేవలం సేవ మాత్రమే చేయాలి. భారీగా ఆర్థిక సేవ్ చేయకూడదు అన్న ఆలోచన ఆ పల్లెకు ఎందుకు రాలేదు. అసలు ఆయన చెబుతున్న బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీలో సభ్యులు ఎవరు. ఎప్పుడు స్థాపించారు. స్థాపించినప్పుడు ఉన్న సభ్యులు ఎవరు, ప్రస్తుత సభ్యులు ఎవరు, ఈ సొసైటీ కి ఉన్న ఆస్తులు ఎంత, ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి ఏ స్థాయిలో ఏ మేరకు ఉన్నాయి. ఆ సొసైటీ చేస్తున్న సేవలు ఏంటి, ఆ సేవలు ఎప్పుడె ప్పుడు చేశారు అన్నది కాసింత పక్కన పెడితే.. వాటన్నింటిని మరో కథనంలో చూపిస్తాము.



ఉమ్మడి అనంతపురం, మేజర్ న్యూస్ (నెట్వర్క్)

# అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళదాం

### స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరీ మోగిద్దా- పార్టీ శ్రేణులకు కాలవ పిలుపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజాల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరీ మోగిద్దామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గంలోని వరసిద్ధి వినాయక కల్యాణ మండపంలో మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకొంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి వెనుకపడ్డ రాయదుర్గం ప్రాంతానికి చేయూత నిస్తున్నారన్నారు. మన పరిస్థితిని వివరిస్తూ ఏదైనా కోరితే కాదనకుండా మంజూరు చేస్తూన్నారన్నారు. . ఈ ప్రాంత ప్రజలు ఏమి కోరుకొంటు న్నారో, ఏది చేస్తే వారికి మేలు జరుగుతుందో గుర్తించి అందుకు అనుగుణంగా పని చేసుకుపోతున్నామన్నారు. రాయదుర్గంలో బాలికల జూనియర్ కళాశాల, వంద పడకల ఆస్పత్రి, బిటిపికి క్రిష్ణ జలాల తరలింపు, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి, పరిశ్రమల ఏర్పాటు, నాణ్యమైన విద్యుత్, తుంగభద్ర ఎగువకాలువ ఆధునీకరణ, ఆవులదట్ల బ్రాంచ్ కాలువ, రైల్వే బ్రిడ్జి ల ఏర్పాటు, రహదారుల విస్తరణ, కొత్తగా తారు రోడ్లు, గ్రామాల్లో సిమెంట్ రహదారులు లాంటి ఎన్నెన్నో ప్రజామోదమైన పనులను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుంకులమ్మ తల్లి ఆలయ గోపురానికి ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామంలో ఎస్సీ కాలనీలో సుంకులమ్మ తల్లి దేవస్థానంపై గోపురం నిర్మాణంనకు జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట ఓబులేసు తన వంతు ఆర్థిక సహాయం అందించారు.ఆలయ కమిటి సభ్యులకు 4516 రూపాయలు నగదును అందించడం జరిగింది.

## వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ 12వ వార్షికోత్సవం

రొళ్ల , మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొత్తపాళ్యం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ 12వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా చేపట్టారు. తొలుతగా ఆలయ అర్చకులు శ్రీవేంకటేశ్వర స్వామి విగ్రహానికి పూలమాలలు, ఆభరణాలను దరింపజేశారు. అనంతరం స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ అహోబిలం రామానుజాచార్య స్వామీజీ చేతుల మీదుగా కుంబాభిషేకం నిర్వహించారు. అనంతరం యాగశాలలో వేదపండితులు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కర్ణాటక రాష్ట్రం శిర నియోజకవర్గ ఎమ్మెల్యే టి. బి .జయచంద్ర, కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి, వైసీపీ మాజీ మంత్రి నర్సగౌడ్, బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ కు ఆలయ ధర్మకర్త గోవిందరాజు శాలువాలు కప్పి సన్మానించారు.

## ప్రతి అంగన్‌వాడీని ఒక ఫ్రంట్‌లైన్ న్యూట్రిషన్ క్లినిక్‌గా మార్చడమే లక్ష్యం



పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సోమందేపల్లి ఐసీడీఎస్ సిడిపిఓ రాజేశ్వరి ఆదేశాల మేరకు ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమం పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.2025 వ సంవత్సరం లో 7 వ ఎడిషన్ లో భాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా పరిగి లో నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం అనే థీమ్ తో జరుపుకుంటున్న ఈకార్యక్రమం ముఖ్యంగా నాలుగు అంశాలపైన ప్రజలలో అవగాహన కల్పించాలని దృష్టి కేంద్రీకరించింది జీవితంలోని కీలకమైన మొదటి 1000 రోజులు కమ్యూనిటీ బేస్డ్ మేనేజ్మెంట్ ఆఫ్ మాల్ న్యూట్రిషన్ ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించడం పోషన్ ట్రాకర్ యాప్ పై ప్రజలలో అవగాహన తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి రజిత ఏవో అశ్వత్థప్ప ఎంఈఓ -2 శేషాచలం పైడేటి సెక్రెటరీ సంజప్ప డాక్టర్ స్వరూప రెడ్డి సిహెచ్ఓ వన్నప్ప , వెలుగు సిసి భారతి అంగన్వాడి టీచర్లు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు .

## పెహల్గాం ఉగ్రదాడులను నిరసిస్తూ శాంతి ర్యాలీ



నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండల కేంద్రంలో పెహల్గాం ఉగ్రదాడులను నిరసిస్తూ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ చేపట్టారు.జామియా మసీదు నుండి గాంధీ సర్కిల్ వరకు జాతీయ జెండాలు పట్టుకుని, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ముతవల్లి ఇక్బాల్ భాషా మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రతి భారతీయుడు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు.అనంతరం ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి నివాలర్పించారు ఈ కార్యక్రమంలో ఖాజీ ఫయాజ్ భాష, మౌలానా, జక్రియ, మన్సూర్, ఫరుక్, రెహమాన్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన



తాడిమర్రి, మేజర్ న్యూస్ బీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో వెంకటరం గారావు మంగళవారం నాడు మండల కేంద్రంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పనుల యొక్క నాణ్యతను, జరుగుతున్న పనుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పని ప్రదేశంలో ఉన్న కూలీలతో ఎంపీడీవో నేరుగా మాట్లాడి వారి సమస్యలను, పని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.కూలీలకు సరైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు పారదర్శకంగా, నాణ్యతగా జరగాలని అధికారులకు సూచించారు.కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చూడాలని, ఆదేశించారు. అలాగే కూలీలు ఖాతా ఉన్న బ్యాంకు నందు భీమాలను చేయించుకుంటే ప్రమాద వశాత్తు చనిపోతే భీమా వస్తుందని దీన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమం నందు ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి, ఈసి సాయికృష్ణ, పుణ్యవతి, భారతి, గణేష్ మేట్లు పాల్గొన్నారు.

# సర్పంచులు, ఎంపీటీసీలకు బదులు కుటుంబ సభ్యులు హాజరు

### - మోడల్ స్కూల్ కాంపౌండ్ వాల్‌కు రూ.20 లక్షలు మంజూరు
### - ప్రధానమంత్రి సూర్యోదయ 4 స్కూళ్లకు రూ. 4కోట్లు మంజూరు




మహిళా సర్పంచులకు బదులు భర్తలు, తనయుడు, పిబ్యాడిగెర ఎంపీటీసీ జయమ్మ తనయుడు సురేష్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈని నిలదీస్తున్న దృశ్యం

అగలి మేజర్ న్యూస్: ప్రతి మూడు నెలలకు ఒకసారి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లో నెలకొని ఉన్న సమస్య లను గుర్తించి వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకొనుటకు గాను అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు ఎంపీపీ, ఎంపీటీసీ సర్పంచులతో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తారు. అయితే ఇందుకు భిన్నంగా ఆగలి మండలంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఇరిగేపల్లి ఎంపీటీసీ వైస్ ఎంపీపీ గాయత్రికి బదులు భర్త హేమంత రాజు, పి.బ్యాడిగెర ఎంపీటీసీ జయమ్మ తో పాటు తనయుడు సురేష్, ఎంపీపీ రేణుక తో పాటు భర్త కామరాజు, మండలంలోని మహిళ సర్పంచు లకు బదులు పి. బాడిగెర సర్పం చ్ నరసమ్మకు బదులు తనయుడు మధు, కొమరేపల్లి సర్పంచ్ సుజాతమ్మకు బదులు భర్త రామన్న, సమావేశానికి హాజరయ్యారు. గ్రామాలలో ప్రజలు లేవనెత్తే అంశాలు ప్రధానంగా తీర్చాల్సిన సమస్యలపై చర్చించడానికి మండల మీట్ నిర్వహించగా ప్రజాప్రతిని ధుల బంధువులతోనే సమావేశం ముగిసింది. మహిళా ప్రజాప్రతి నిధుల స్థానంలో సాధా రణంగా వారి భర్తలు బంధువులు అజమాయిసి చలా యించడం సర్వసాధారణమైన మండల సమావేశా లకు సైతం వారే హాజరు కావడం చర్చనీయాం శంగా మారుతుంది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఏఈ రామాంజనేయులు మాట్లాడుతూ మూడు నెలల కిందట ఉపాధి హామీ పథకంలో భాగంగా సీసీ రోడ్లను వేసి మూడు కోట్ల పనులకు పనులు చేపట్టి బిల్లులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. కొత్తగా మళ్లీ రూ. 3 కోట్లు రూపాయలతో ఉపాధి హామీ పథకంలో భాగంగా బీటీ రోడ్లు, సిసి రోడ్లు,అగలీ మోడల్ స్కూల్ కు కాంపౌండ్ వాల్ కు రూ.20 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు వారం రోజుల్లో ఈ పనులను ప్రారంభిస్తు న్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా పరిషత్ గ్రాంట్ కింద రూ.35 లక్షల రూపాయలను సిసి రోడ్లకు నిధులు విడుదలైనట్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ మండలంలో మోడల్ స్కూల్ తో పాటు అ గళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మదూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ప్రధానమంత్రి సూర్యదయ పాఠశాలల కింద మంజూరైనట్లు ఒక్కో పాఠశాలకు కోటి రూపాయలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక జెడ్పిటిసి ఉమేష్, సర్పంచ్ ముద్ద రాజు, డాక్టర్ శివానంద, విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు పంచాయతీ సెక్రటరీలు రమ్య రంగనాథ్ పణి రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున ఏవో శేఖర్ నాయక్, పరిపాలనాధికారి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### భూసార పరీక్షల ఆధారంగా

# పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు

**- భూసార పరీక్షల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: భూమిలోని పోషకాలను గుర్తించి సరిపడా ఎరువులను వినియోగించేలా తనకు అవగాహన కల్పించి సాగు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు భూసార పరీక్షల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూసార పరీక్షల అధికారి శ్రీనాథ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శశికళ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా భూమిలోని పోషకాలను గుర్తించి సరిపడా ఎరువులను వినియోగించాలన్నారు. సాగు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. వేసవిలో మట్టి నమూనాలను సేకరించి వాటి ఫలితాలను ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పరీక్ష విశ్లేషణ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలోనే రైతు సేవా కేంద్రాల పరిధిలో మట్టి నమూనాలను సేకరించే ప్రక్రియ మొదలుపెట్టడం జరిగిందన్నారు. మట్టి నమూనాలు గట్ల వెంట ఎరువులు చల్లిన ప్రదేశాల్లో తీయరాదనీ, పొలంలో 4 నుంచి 8 చోట్ల మట్టిని తీయాలన్నారు. 15 సెంటీమీటర్లు గుంత తీయాలనీ, పైనుండి కిందకు ఒకే మందంతో సేకరించాలన్నారు. భూమిలో నత్రజని భాస్వరం పొటాషియం ఎంత ఉందనేది పరీక్షిస్తారనీ, వాటిని బట్టి ఎరువులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, అసిస్టెంట్ రిజిస్టార్ బి రోషన్ జమీన్, సీఈవో ఆర్ శ్రీనివాసులు ఏ ఈ ఓ మురళీకృష్ణ విహెచ్ఎ శివశంకర్ రాచనాపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన...



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధరింపు ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని... రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

## జిల్లా గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని ఐదు గిరిజన గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి మూడవ తరగతిలో నూతన ప్రవేశాలు, 4,5,6,7,8,9 తరగతులలో బ్యాక్లాగ్ సీట్లకు ( ఎస్టీ విద్యార్థులు) మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు కావలసిన విద్యార్థులు మే 20 తేదీలోపు ఆయా పాఠశాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలను ఆయా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ప్రాపర్టీ కేసులలో రికవరీలు బాగా చేయాలి : ఎస్పీ




**గస్తీలు, తనిఖీలు పెంచాలి. నిఘా పటిష్టం చేయాలి.**
**దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలి**

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:-శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా గ్రేవ్ మరియు పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సాధించడంతో పాటు ప్రాపర్టీ కేసులలో రికవరీ పర్సంటేజీలు బాగా పెంచి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారుఈ సంధర్బంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు , ఎస్ఐలతో జిల్లా ఎస్పీ వి.రత్న సీసీటీఎన్ఎస్ ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ ఎస్సీ ఎస్టీ, ఫోక్స్, పొలిటికల్ కేసులపై ఆరా తీశారు ఎన్ బి డబ్ల్యూ కేసులపై దృష్టి పెట్టండి.నేర నియంత్రణకు బాగా కృషి చేయాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థులను పట్టుకోవాలన్నారు . అసాంఘిక కార్యకలాపాలైన క్రికెట్ బెట్టింగ్ , గ్యాంబ్లింగ్ మట్కా ఎక్కడ లేకుండా చేయాలన్నారు.డ్రంకెన్ డ్రైవింగ్ వలన ఎక్కడ అయినా రోడ్డు ప్రమాదాలు జరిగితే తీవ్రంగా పరిగణిస్తామన్నారుమెజిస్ట్రేట్ లను కలిసి కేసుల పరిష్కారాలకు చర్యలు తీసుకోవాలన్నారు.దొంగతనాలు నేరాలు జరగకుండా పగలు రాత్రి గస్తీని పెంచాలని ఆదేశించారు.సోషల్ మీడియా పై గట్టి నిగా ఉంచాలన్నారు. సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు కేసులు అప్డేట్ చేయాలన్నారు.ఈ సాక్ష్య యాప్ పై సబ్ డివిజన్ల వారీగా అందరికీ శిక్షణ ఇప్పించాలన్నారు.పోలీసు అధికారులు గ్రామాలను పర్యటించి, పల్లెనిద్ర గ్రామ సందర్శనలు చేపట్టి సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. మహిళల పై నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన 44 మంది పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో డీఎస్పీ లు విజయకుమార్, శివన్నారాయణ స్వామి, నరసింగప్ప, హేమంత్ కుమార్ , ఎస్ బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ కుమార్, సిఐలు, ఎస్ఐ లు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖాముఖి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే, మంత్రి సవితమ్మ సూచనలు మేరకు పట్టణంలోని (ఎగువ గడ్డ కాలనీ పాతఫోస్టాఫీస్ రోడ్డు గుండా చెరువు రోడ్డు కాలనీలలో) 12వ వార్డు, 13వ వార్డులలో శుభోదయం ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో సవితమ్మ సూచనలు మేరకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, వార్డు సమస్యలు తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

ఎగువగడ్డలో ప్రధాన సమస్యలు- ఎగువగడ్డ నుంచి వచ్చు డ్రైనేజ్ నీరు మెడికల్ స్టోర్ మనోహర్ ఇంటి దగ్గర నుంచి అయ్యప్ప స్వామి దేవాలయం కాంపౌండ్ నందు గల డ్రైనేజీ వరకు సిసి డ్రైనేజ్ కాలువ ఏర్పాటుకు మంజూరు చేయాలి.

**చెరువు రోడ్డులో ప్రధాన సమస్యలు :** అడ్వకేట్ నాగార్జున ఇంటి దగ్గర నుంచి అడిగేసుల సూరి ఇంటి వరకు మరి సూరి ఇంటి వరకు సిసి రోడ్ ఏర్పాటు చేయాలి. నరేంద్ర ఇంటి దగ్గర నుంచి నారాయణ స్వామి ఇంటి వరకు సిసి రోడ్ ఏర్పాటు చేయాలి.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు పాలడుగు చంద్ర, సాయి ప్రసాద్, త్రివేంద్ర, ప్రభంజన కుమార్, ఎన్డీఏ కూటమి నాయకులు బిజెపి



రామాంజనేయులు, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, చంద్రకాంతమ్మ, నారాయణ నాయక్, డ్వాక్రా రామాంజనేయులు, బోయ రాము, బోయ నంజుండ, కురబ నంజుండ, షీ ఫారం చంద్ర, స్టుడియో సూరి, బండా నూర్, షమూన్, కటికర ఖన్నా, అంజే నాయక్, చంద్రాయుడు, ఈ రాము, నారాయణ, బోయ సోము, రాజేంద్ర ప్రసాద్, జిలాన్, మంగల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి నాక్ ఏ గ్రేడ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం జిల్లాలో ప్రముఖ ఫార్మసీ కళాశాల అయిన బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఇటీవల నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (నాక్) ద్వారా నిర్వహించబడిన కళాశాల పరిశీలనా ప్రక్రియలో "ఏ గ్రేడ్" పొందడం విశేషంగా పరిగణించబడుతోంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ మాట్లాడుతూ.. ఈ గౌరవం కళాశాల ఫ్యాకల్టీ, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల యాజమాన్య సహకారం, కృషికి నిదర్శనం. అత్యుత్తమ శిక్షణా ప్రమాణాలు, పరిశోధనలపై మక్కువ, శాస్త్రీయ అభ్యాసాన్ని ప్రోత్సహించే వాతావరణం వల్లే ఈ ఘనత సాధ్యమైందని అన్నారు. కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇది బాలాజీ కళాశాల ఖ్యాతిని దేశవ్యాప్తంగా మరింత ప్రబలంగా నిలిపే ఘట్టం. మా లక్ష్యం విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే అని, ఈ ఘనతతో కళాశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల నైపుణ్యాలు సమాజంపై ప్రభావం మరింతగా పెరుగుతాయని ఆశిస్తున్నాము. రాబోయే కాలంలో మరిన్ని నూతన కోర్సులు, పరిశోధనలకు ప్రోత్సాహం అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు.

కళాశాల ట్రెజరర్ పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ఇది మనందరి కృషికి గుర్తింపు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం యాజమాన్యం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులు, స్టాఫ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలోని విద్యా రంగానికి ఇది ఒక గర్వకారణమైన ఘటనగా నిలిచింది.



## రాప్తాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా గంగలకుంట కిష్ట



**రాప్తాడు మేజర్ న్యూస్ :**రాప్తాడు మార్కెట్ యార్డ్ నూతన కమిటీని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో మంగళవారం నియమించారు . మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా గంగలకుంట కిష్టాను నియమించారు.కిష్ట గత కొన్ని సంవత్సరాలుగా తెదేపా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారు, గ్రామస్థాయి నాయకుడుగా పార్టీ గెలుపు కోసం కృషి చేశాడు ఆయన సేవలను గుర్తించి రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎమ్మెల్యే పరిటాల సునీత అవకాశం కల్పించారు . ఈ సందర్భంగా గంగలకుంట కిష్ట మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీతకు , తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళికి , అదేవిధంగా మండల సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఆయన తెలిపారు .ఈ సందర్భంగా గంగలకుంట కిష్టాకు మండల తెదేపా నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## బత్తలపల్లిలో బోడే రామచంద్ర యాదవ్ పర్యటన




**బత్తలపల్లి మేజర్ న్యూస్:**భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ మంగళవారం బత్తలపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గంటాపురం జగ్గు నివాసానికి విచ్చేసిన ఆయనకు గంటాపురం జగ్గు ఘనంగా స్వాగతం పలికారు.

## పోషన్ పక్వాడా.. వారోత్సవాలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రతి గర్భిణి తన బిడ్డ ఆరోగ్యాలు కాపాడడమే తమ లక్ష్యమన్నారు. పిడి శ్రీదేవి, మంగళవారం సోమందేపల్లిలోని షిరిడిసాయిబాబా గుడి ప్రాంగణంలో పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్వాడి సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు చేశారు. పిడి, ప్రతి కాబోయే తల్లికి తన కడుపులోని బిడ్డను సం రక్షించాలని, ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకునేలా వారికి సలహాలు ఇవ్వాలని, ఆకు కూరలు, కూరగాయలు, చేపలు, పాలు లాంటి బలమైన ఆహారం తినాలన్నారు. బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లి పాలు పట్టాలని, ఉగ్గు పాలు త్రాపడంతో బాబు తల్లి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి వెంకటరాముడు, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, ఎంఈఓ ఆంజనేయులు, సూపర్ వైజర్ శుభరాణి పాల్గొన్నారు.

## నిత్యాన్నదానమునకు రూ.10,116 విరాళం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గుమ్మయ్య గారి పల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ దేవిరాజు స్వామి మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం, మంగళవారం దేవాలయంలో శ్రీ మారెమ్మ దేవికి ప్రత్యేక పూజలు గోపూజ, అభిషేకము, మహా మంగళహారతి తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా ప్రతినెల ఉచిత గుండె కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. దేవాలయమునకు వచ్చిన భక్తులకు మరియు వైద్య శిబిరానికి వచ్చిన వారికి శ్రీ మారెమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల పట్టణానికి చెందిన వాసవమ్మ, కె వెంకట శేషయ్య నిత్య అన్నదానమునకు 10,116 రూపాయలను డాక్టర్ బి దేవిరాజు స్వామి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విరాళం అందజేసిన దాతలకు ఆలయ కమిటీ తరఫున శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ మారెమ్మ దేవి, ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, మ్యోహన్ రెడ్డితో పాటు అలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గోరంట్ల , మేజర్ న్యూస్ : బుదిలి సబ్ స్టేషన్ పరిధిలోని పలు పంచాయతీ లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ అధికారి బాలకృష్ణ నాయక్ తెలిపారు. బుదిలి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తు కారణంగా బుదిలి రెడ్డిచెరువుపల్లి నర్సింపల్లి పంచాయితీ పరిధిలో అన్ని గ్రామాలకు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం కలుగునని ప్రజలు గమనించవలసినదిగా అయన తెలిపారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : పంచాయ తీరాజ్ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఎంపీడీవో అంజనప్ప జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. మంగళ వారం తన ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బిజెపి నాయకులు జయరాం దృశ్శాలువ కప్పి సన్మానించారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాల విషయా లను సామాన్య ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని అభివృద్ధి కార్యక్రమాలను మండల వ్యాప్తంగా ఎప్పటికప్పుడు చురుకుగా పనిచేసే అధికారి ఇక్కడ ఉండటం సంతోష దాయకం అన్నారు. అంతే కాకుండా మండలంలోని కొన్ని గ్రామాలలో నీటి సమస్య, వీధిలైట్లుకు, పశువుల నీటి తొట్లుకు సంబంధిం చిన విషయాలు కొన్నింటిని వారి దృష్టికి తీసుకు వెళ్ళినప్పుడు వారు చొరవ తీసుకొని ఆ పనులను పూర్తి చేశారన్నారు.

## చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరఓబునపల్లి గ్రామంలో మంగళ వారం సివిల్ రైట్స్ డే సందర్భంగా తహసీల్దార్ అనంత చారి, స్థానిక సర్పంచ్ రెడ్డిపల్లి శివశంకర్ రెడ్డి, ఇతర అధికారులు అంబేద్కర్ కాలనీలో చట్టాలపై అవగాహన ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు పొందడానికి, ముందుగా వాటి గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన అన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకుంటే అభివృద్ధి చెందుతారని తెలి పారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టి, సభ్యులు ఏవైనా అభివృద్ధి పరంగా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో, వీఆర్వో బాలకృష్ణ, వార్డెన్ రవీంద్ర రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



తలుపుల, మేజర్ న్యూస్: గర్భిణీలలో రక్తహీనత నియంత్రించేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం ఎంతో దోహదపడుతుందని కదిరి ప్రాజెక్టు సిడిపిఓ రాధిక అన్నారు. మంగళ వారం తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 7వ పక్షోత్సవ పోషణ పోస్టర్లను సిడిపిఓ రాధిక, ఎంపీడీవో రమా నాయక్ పంచాయతీ కార్య దర్శులు, సూపర్వైజర్ చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. పోషణ పక్షోత్స వంపై అంగన్వాడీలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, జిఎంఎస్కే లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు,కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. వివిధ రకాల పౌష్టికాహాలు ను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు దీప, అలివేలమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలి

### - పట్టణ సిఐ నగేష్ బాబు



మడకశిర మేజర్ న్యూస్: పుట్టపర్తి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు పెనుగొండ సబ్ డివిజన్ ఎస్డిపిఓ ఆదేశాల మేరకు మండల పరిధిలోని హరే సముద్రం గ్రామంలో మంగళవారం పట్టణ సీఐ నగేష్ బాబు తన సిబ్బందితో కలిసి కార్డ్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ నగేష్ బాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా జీవించాలని, కర్ణాటక మద్యం అమ్మకాలు, నాటు సారా తయారి చట్టరీత్యా నేరమని ఆయన ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న చిన్న విషయాలకు గొడవలు పడకుండా సమస్యలను గ్రామ పరిధిలోని పరిష్కరించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నగేష్ బాబు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రైతు రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తి చేయించుకోవాలి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని రైతులు ఆఫార్ ఫార్మర్ ప్రతి రైతు 11 అంకెల రిజిస్ట్రేషన్ నెంబర్ కోసం వారి రైతు సేవా కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయుంచు కోవాలని ఏఓ అన్వేష్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 7820 మంది రైతుల రిజిస్ట్రేషన్ పూర్తయిందని,3262 మంది రైతులు ఇంచా చేయించుకోవాల్సి ఉందని తెలియజేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందటానికి ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ముఖ్యంగా పిఎం కిసాన్ జమ కావాలంటే రైతు రిజిస్టర్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.జాయిన్ ఎల్పిలు కూడా ప్రస్తుతం రిజిస్టర్ అవుతున్నాయని ఆ రైతులు కూడా వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఆఫార్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు.

# ఆర్టీసీ ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష

హిందూపురం మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ఏపీ పిటిడి ఆధ్వర్యంలో అనేక సమస్యల పైన మార్చి 25 న ఎండి కి ఎన్.ఎం.యు.ఏ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. సమస్యలు పరిష్కరించుట లో విఫలమైనందున మూడు పర్యాయములు నిరసన తెలియజేసినప్పటికీ కూడా ఏమాత్రం చలనం లేకపోవడం తో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాలుగవ పర్యాయం గా రెండు రోజుల రిలే నిరాహార దీక్షల లో భాగంగా హిందూపురం డిపో నందు డిపో కార్యదర్శి వెంకటేశ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి , రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం నాయక్ , షబ్బీర్ , రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారెడ్డి హాజరై నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1/2019 ఉద్యోగ భద్రత సర్కులర్ వెంటనే అమలు చేయాలని ఈ హెచ్ ఎస్. స్థానంలో ఏపీ.ఎస్.ఆర్టీసీ లోని పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని ,నాలుగు సంవత్సరములుగా నిలిచిపోయిన అన్ని క్యాటగిరీల ప్రమోషన్లను వెంటనే కల్పించాలని , అక్రమ సస్పెన్షన్లు, అక్రమ రిమూవల్స్ రద్దు చేయాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ ను 150 రూపాయల నుంచి 400 పెంచాలని, సిక్కు లీవులకు పూర్తి జీతం ఇవ్వాలని, మహిళలకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని ,తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు రంగనాథ్, డిపో కార్యదర్శి వెంకటేష్ డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్ ,గ్యారేజ్ అధ్యక్షులు ఎం.రవీంద్ర ,గ్యారేజ్ కార్యదర్శి జి. రాంప్రసాద్,అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగుల హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



## మనూర్ తండా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల పోషణ పక్వాడపై అవగాహన



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని మనూరు గ్రామపంచాయతీలో ఉన్న మనూరు తండా అంగన్వాడి కేంద్రంలో పిల్లల పోషణ పక్వాడపై సూపర్వైజర్ శంకరమ్మ పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పిల్లల పెరుగుదల లో కీలకమైన వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి ఆమె మహిళలకు వివరించారు. పలు ఆహార పదార్థా లను తీసుకోవడం వల్ల ఊబకాయం, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు.తల్లులు టీవీ,సెల్ ఫోన్ చూపెడు తూ పిల్లలకు ఆహారాలు తినిపించ రాదన్నారు... ఈ కార్యక్రమం కు లక్ష్మీపతి,శంకర్ నాయక్,మంజునాథ నాయక్ బాలాజీ నాయక్,, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, తల్లులు, పిల్లలు హాజరయ్యారు.

## స్పందించిన అధికారులు

- అన్యమత ప్రచారస్తులు ఏర్పాటుచేసిన బోర్డులు తొలగింపు
- హర్షం వ్యక్తం చేసిన హిందూ చైతన్య వేదిక సభ్యులు



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి ఔటర్ రింగ్ రోడ్డు ఐశ్వర్య విల్లాస్ జంక్షన్ వద్ద తాడిపత్రి, కడప జాతీయ రహదారి కి సంబంధించిన సూచికల బోర్డులలో క్రైస్తవ మతానికి సంబంధించిన షాలెం చర్చి కి దారి అని సూచించడంపై హిందూ చైతన్య వేదిక సభ్యులు నిరసన వ్యక్తం చేయడంతో ఆర్ అండ్ బి జాతీయ రహదారి అధికారులు స్పందించి బోర్డులను తొలగించడంపై హిందూ చైతన్య వేదిక సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యవహారాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అట్టివారిపై కఠినంగా వ్యవహరించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. హిందూ చైతన్య వేదిక నాయకులు పరిస నారాయణస్వామి, రామాంజనేయులు కృష్ణమోహన్, చెన్నా రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కక్కలపల్లి కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కక్కలపల్లి కాలనీ పంచాయతీలో ప్రజల తాగునీటి ఎద్దడి నివారణ కోసం పంచాయతీలో ఆరు నూతన బోర్లు తవ్వగా... నాలుగు బోర్లలో నీరు పడ్డాయ ని పంచాయితీ కార్యదర్శి యూ. హిదయ తుల్లా మంగళవారం తెలియజేశారు. వేసవికాలం కావడంతో కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని వివిధ కాలనీల ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం వెంటనే బోర్లు వేయించడం జరిగిందని ఆయన తెలిపారు. నీరు పడిన బోర్లకు త్వరలోనే మోటర్లు, పైప్ లైన్లు ఏర్పాటు చేసి పంచాయతీలోని వివిధ కాలనీలకు సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలు

తనకల్లు, మేజర్ న్యూస్ :జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మస్తాన్ వలీ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఉపయోగపడే ఈ విజ్ఞాన శిబిరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందరికీ ఉపయోగపడే కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు పుస్తకాలు, ,సైన్స్,క్విజ్,పురాణాలు, చరిత్ర, ఉద్యోగ కాంపిటీషన్స్ పరీక్షలకు మొదలగు వాటికి ఉపయోగపడే పుస్తకాలను చదువు కొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మస్తాన్ వలి, విద్యా ర్థిని, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



హిందూపురం మేజర్ న్యూస్ : పట్టణంలోని సడ్లపల్లి లో శ్రీ ఆంజ నేయ స్వామి దేవస్థానం నిర్మాణం కొరకు రిటైర్డ్ టీచర్ ఏ. శైలజా దేవి తల్లి కీ.శే. అంద్ర వెంకటమ్మ ల జ్ఞాపకార్థం రూ.50,001లను విరాళము గా ఇవ్వడం జరిగినది. ఈ ప్రాంతంలో ఎంతో పేరున్న ఈ దేవస్థాన నిర్మాణం లో తోడ్పడుట కు తనకు కూడా అవకాశం కలగడం ఎంతో అదృష్టం గా భావిస్తున్నట్లు శైలజ తెలిపారు.ఈ ప్రాంతం వారు కానప్పటికీ ఎంతో ఉదారత తో విరాళం అందించిన వారి కుటుంబానికి ఆ దేవుని చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిమెంట్ వెంకటేష్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, రామన్న, సుధాకరరెడ్డి,అర్చకులు హనుమంతరావు, టీచర్ సునీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే.. ఉద్యమం చేస్తాం



కదిరి, మేజర్ న్యూస్ : ఆర్టీసీ ఉద్యోగుల ఎదు ర్కొంటున్న న్యాయమైన సమస్యల సాధనకు నేడు రెండో రోజు రిలే దీక్షలు రాష్ట్ర ఉపాధ్యక్షు డు ఎన్.వి.రమణ, డిపో అధ్యక్షుడు రామ కృష్ణ లు కదిరి డిపో నందు ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ నగదు లావాదేవీలేని సమస్య, ఉద్యోగ భద్రత అమలుకై యాజమాన్యం తాత్స రము చేస్తోందని , అలసత్వం ప్రదర్శిస్తే..ఉద్యమం తీవ్ర తరము చేస్తా మని హెచ్చరించారు. పెండింగ్ లో వున్న పదోన్నతులు ఇవ్వా లని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, వైద్య సౌకర్యం మెరుగు పరచాలని, మహిళ ఉద్యోగుల సమస్యలను పరిష్కా రించాలన్నారు. ఈ దీక్షలలో ఈరోజు డి.లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, గంగిరెడ్డి, శ్రీనివాసులు, జిలాన్, రాజ్ కుమార్, షాకీర్ మద్దతుగా డిపో కార్యదర్శి బైరిసెట్టి, నారాయణ స్వామి, జిలాన్, నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, పులి శ్రీనివాసు లు, గంగన్న, బాబాఫక్రోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో విరివిగా మొక్కలు నాటాలి : కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విరివిగా మొక్కలు నాటాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారంకలెక్టర్ కార్యాలయంలో అటవీశాఖ, ఎన్హెచ్ఎ, ఆర్అండ్బి, పంచాయతీరాజ్ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులతో మొక్కలు నాటే కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి చక్రపాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్రపంచ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, చెరువు గట్లపై, బంజరు భూములు మొదలైన ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, ఎన్ని మొక్కలు అవసరమో జాబితాను డీఎఫ్ఓకు సమర్పించాలన్నారు. 32 మండలాలకు



చెందిన మండల ప్రత్యేక అధికారులు సంబంధిత శాఖల హెచ్ఓడీలు జిల్లా అటవీ శాఖ అధికారికి జాబితాను సమర్పించాలన్నారు. 1,74,065 హెక్టార్ల భూమి నందు 10 లక్షల 43 వేల మొక్కలు నాటాలని తెలిపారు. మునగ, కరివేపాకు, నిమ్మ, దానిమ్మ, మొదలైన మొక్కలను కూడా నాటాలని తెలిపారు. జాతీయ రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటాలని అందుకు జాతీయ రవాణా అధికారులు ప్రణాళికలు అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ను తిలకించారు. డిఆర్డిఏ, డ్వామా, పంచాయతీరాజ్, పరిశ్రమల, వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# ఆర్డిటి సంస్థను కాపాడుకుందాం

- అనంతపురం జిల్లాకు ఆర్డిటి సంస్థ ఒక వరం - సంస్థ తరలిపోతే జిల్లా పూర్తిగా నష్టపోతుంది
- అన్ని వర్గాలకు ఎన్నో సంక్షేమాలను చేరువ చేసిన ఘనత ఆర్డిటి సంస్థది - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి
- తన అనుచరులతో ఆర్డిటి సంస్థను కాపాడుకుందాం అని నగరంలో ర్యాలీ - మ్యాంచో ఫెర్రర్‌కు భరోసా ఇచ్చిన జెసి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆర్డిటి సంస్థను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. తన అనుచరులతో కలిసి మంగళవారం ఉదయం నగరంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్డిటి ప్రధాన కార్యాలయానికి చేరుకుని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ కు తన భరోసాను కల్పించారు. ధైర్యంగా ఉండాలని తమంత నీకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఎంతటి యుద్దానికైనా తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1969వ సంవత్సరంలో అనంతపురం జిల్లాకు ఆర్డిటి సంస్థ విచ్చేసిందని ఆనాటి నుంచి నేటి వరకు ప్రతి దినం జిల్లాలోని ప్రతి ఒక్కరికి ఏదో విధంగా సహాయ సహకారాలను అందించడమే లక్ష్యంగా ఈ సంస్థ కృషి చేసిందని తెలిపారు. ఆర్డిటి సంస్థ జిల్లాకు చేరుకున్న తర్వాత ఎన్నో ప్రభుత్వాలు మారాయని కానీ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిన ఘనత ఆర్డిటి సంస్థకు దక్కుతుందన్నారు. నేడు ఈ పరిస్థితికి సంబంధించి వాస్తవాలను గ్రహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆర్డిటి పాఠశాలల ద్వారా డిస్నేన్ నేర్పిస్తున్నారని వాస్తవాలను గుర్తించాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆర్డిటి సంస్థ తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని ఎంతోమందికి సేవను అందించిందన్నారు. అలాంటి సంస్థ నేడు ఆపదలో ఉంటే ఎలాంటి యుద్ధానికి అయినా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. బుక్కరాయసముద్రంలో ప్రత్యేకంగా అందుల కోసం పాఠశాలను, మూగ చెవిటి వారి కోసం వసతి తో కూడిన పాఠశాలను ఏర్పాటు చేసి వారికి ఎన్నో అవకాశాలను కల్పించి దేశానికి ఉపయోగకరంగా వారిని తీర్చిదిద్దిన ఘనత వారిదేనన్నారు. వీరు ఎలాంటి రాజకీయ పార్టీకి సంబంధించిన వారు కాదని ఎవరు వచ్చిన వారిని ఆదరిస్తారన్నారు.




జిల్లాలో కరువు కాటకాలను ఎదుర్కునేందుకు వేల సంఖ్యలో చెక్ డ్యామ్లను నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేశారన్నారు. ఇళ్ల నిర్మాణాలు ఆసుపత్రి క్రీడలు వంటి ఎన్నో పథకాల ద్వారా ప్రజలకు చేరువైన వాస్తవాలను గుర్తించాలన్నారు. గ్రామాలలోకి వెళ్లినప్పుడు టెంకాయ చెట్లు ఉంటే ఇక్కడ ఆర్డిటి సంస్థ తన కార్యకలాపాలను కొనసాగిస్తుందని అర్థమవుతుందన్నారు. కేవలం సహాయం చేయడమే కాదు ప్రకృతిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాను ప్రత్యేకంగా తీర్చిదిద్దారన్నారు. నేడు ఆర్డిటి సెట్ నిర్వహించకపోవడం ద్వారా వేల విద్యార్థులు తీవ్ర అవస్థలు పడే పరిస్థితి నెలకొంది అన్నారు. ఆర్డిటి సెట్ ద్వారా 13 కోట్ల రూపాయల డబ్బులను వెచ్చించి నాణ్యత మైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన క్రీడా సౌకర్యాలను కల్పించి దేశంలోనే అత్యుత్తమైన క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాకు ఆర్డిటి సంస్థ దేవుడు ఇచ్చిన వరం అనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని మనమందరం కలిసి పోరాడి ఎక్కడికి వెళ్లకుండా ఆర్డిటి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిని తెలిపారు. దీనికోసం ఉద్యమం చేయాల్సి వస్తుందేమో దానికి కూడా ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఆర్డిటి వ్యవస్థ వల్ల ఎలాంటి నష్టం వచ్చింది అనే అంశం కంటే ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలే ప్రధాన అంశంగా భావిం చాలన్నారు. రాజకీయ పార్టీలు తమ పార్టీ అజెం డాను వదిలి ఏకమై జిల్లాను ఆర్డిటి సంస్థ వీడకుం డా కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## మంత్రి లోకేష్‌ను కలిసిన ఏడిసిసి చైర్మన్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: విజయవాడ ఎయిర్ పోర్ట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ టీ, విద్యా శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అనంతపు రం ఏ డి సి సి బ్యాంకు చైర్మన్ , శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి పుష్ప గుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ గా ఎన్నిక చేసినందుకు నారా లోకేష్ కీ ముంటిమడుగు కేశవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దేవరలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జేసి

తాడిపత్రి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఊరు చింతల గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామ దేవరలో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసికి టిడిపి నాయకులు,గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పెద్దమ్మ అమ్మవారి దేవాలయం చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గంతలు విప్పి
# గుంతలు చూడండి

- రహదారి అధ్వానం- ప్రయాణం నరకం
- ప్రమాదాలకు గురవుతున్న వాహనాదారులు
- అదుపు తప్పితే అంతే సంగతులు
- ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు
- కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు నెరవేరినా...!





**గార్లదిన్నె మేజర్ న్యూస్** మండలంలోని గ్రామీణ రహ దారులు మరమ్మతుల కోసం ఏళ్ళకాలంగా చూస్తున్నాయి. గుంతలుపడి, రాళ్ళు పైకితేలి ప్రయాణి కులు, వాహనచోదకులకు నరకం చూపిస్తున్నాయి. అయిదేళ్ల పాటు అధ్వాన మార్గాల్లోనే ప్రజలు ఇక్కట్లు పడినా. గత పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా రోడ్లను త్వరితగతిన బాగుచేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**మార్తాడు - కోటంక వాహనదారులకు తప్పని ఇక్కట్లు..**

మండల పరిధిలోని కోటంక గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం ఉండటంతో ప్రతినిత్యం గార్లదిన్నె నుండి మార్తాడు మీదుగా గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి ప్రతి నిత్యం వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సుల ద్వారా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అయినా గత ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన ఆర్అండ్ బీ రోడ్లు, పంచాయతీరాజ్ మార్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కనీసం తటెడు మట్టిపోసిన దాఖలాలు లేవు. దీంతో తరచూ ఆయా మార్గాల్లో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి వాహనదారులు ప్రమాదాలకు గురవు తున్నారు. మర్తాడు క్రాస్ నుండి కోటంక వరకు 15 కిలోమీటర్లు అప్రోచ్ పొంగి గుంతలు పడి నాలుగైదేళ్లు ఆయన అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డు భారీగా గుంతలు ఏర్పడడంతో రాకపోకలు నరకయాతనగా వాహనదారులకు మారుతుంది. అబ్బా ఇదేం రోడ్డు రా నాయనా అంటూ రోజు విరక్తి తెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ప్రయాణికులు వాహనదారులు రోడ్ల మరమ్మతుల కొరకు ఆశాగా ఎదురుచూస్తున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ యార్డు ఛైర్మన్



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్:** మార్కెట్ యార్డు నూతన కమిటీ సభ్యులను ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ తో పాటు మొత్తం 15మంది సభ్యులతో కూడిన కమిటీని ప్రకటించారు. ఇందులో ఛైర్మన్ గా వేపకుంట బోయపాటి సుధాకర్, వైస్ ఛైర్మన్ గంగులకుంట కృష్ణయ్యలు ఉన్నారు. డైరెక్టర్లుగా దేవరకొండ సాలమ్మ, ఎస్.శివ లక్ష్మీ, చెన్నకేశవ నాయుడు, పోతన్న, బాలు నాయక్, రఘునాధ్ రెడ్డి, జెన్నె నాగలక్ష్మీ, రామాంజినమ్మ, లక్ష్మీనరసమ్మ, అంకె మంజునాథ్, వరలక్ష్మి, రఫీ, గోనుగుంట్ల సొమ్ములు నియమితులయ్యారు. ఇందులో 8మంది ఓసీలు, నలుగురు బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ?ఒక ఎస్టీకి అవకాశం కల్పించారు. ఛైర్మన్ సుధాకర్ తదితరులు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసి కమిటీని ప్రకటించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం సభ్యులంతా కలిసి పని చేయాలన్నారు.

## కూటమి పాలన ప్రజలను పెనం నుండి పొయ్యిలో పడేసింది

ఆరోపించిన బీసీవై పార్టీ అధ్యక్షులు బీ.రామ చంద్రయాదవ్




**రాయదుర్గం, మేజర్ న్యూస్!** వైఎస్సార్సీపీ అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాల నుండి విముక్తి పొందడానికి భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన రాష్ట్ర ప్రజల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడేసిన చందంగా ఉందని బీసీవై (భారత చైతన్య పార్టీ) అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఆరోపించారు. ప్రైవేటు కార్యక్రమాల నిమిత్తం జిల్లాలోని రాయదుర్గం కు వచ్చిన ఆయన స్థానిక బీసీవై పార్టీ సమన్వయకర్త గౌని ప్రతాప్ రెడ్డి స్వగృహంలో ఆయన అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ శ్రేణుల సమీక్షా కార్యక్రమంలో పాల్గొని రామచంద్ర యాదవ్ ప్రసంగించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 నెలల క్రితం అధికారం చేపట్టిన కూటమి పాలన గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, మహిళల పై అత్యాచారాలు కొనసాగిస్తోందే గాని, ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలిచ్చే ముందు సంపద సృష్టిస్తా, పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తా అంటూ బీరాలు పలికిన కూటమి పార్టీలకు ప్రజలు పట్టం కడితే, అధికారం చేపట్టి పది నెలలు గడిచినా ఒక్క పథకం కూడా అమలు చేయపోవడం, అభివృద్ధి పేరుతో దోచుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ఉచిత బస్సు పేరుతో మహిళలను, తల్లికి వందనం, ఫీజు రియింబర్స్ మెంట్ పేరుతో విద్యార్థులు, మరోవైపు రైతులు, ఉద్యోగస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు వంచించాడని దుయ్యబట్టారు. ప్రాజెక్టులు పూర్తి చేసి, సాగు, తాగునీరు అందించాల్సిన కూటమి పాలకులు ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. దోపిడీ, దౌర్జన్యాలపై చూపుతున్న శ్రద్ధ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి పట్ల చూపడం లేదని ఎద్దేవా చేశారు. రాజధాని నిర్మాణం విషయంలో సాగుతున్న చీకటి కోణాలను ఆధారాలతో సహ బీసీవై పార్టీ త్వరలోనే ప్రజలు, మీడియా ముందు ప్రవేశపెట్టడం ఖాయమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల గురించి కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలో నిరుపేదలకు పలు విధాలుగా సేవలందిస్తున్న ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ రెన్యువల్ విషయంలో స్థానిక జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రచారం కోసం ఏదో మాట్లాడుతున్నట్లు ఉందని, అలాంటి నిస్వార్థ సంస్థ రెన్యువల్ కోసం స్థానిక ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ బీసీవై పార్టీ ప్రజల పక్షాన పోరాటలకు సన్నద్ధం అవుతోందని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేసే దిశగా జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గౌని శంకర్ రెడ్డి, ఉరవకొండ బీసీవై ఇంచార్జి పవన్, రాయదుర్గం నియోజకవర్గ యూత్ లీడర్ హనుమంతు యాదవ్, జిల్లా నాయకులు సురేష్, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, రామచంద్ర యాదవ్ ను ఘనంగా సన్మానించారు.

## వైసిపి పంచాయితీ రాజ్ జిల్లా సెక్రెటరీగా చంద్రశేఖర్ రెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డిని అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి మరియు అనంతపురం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు అనంత వెంకటరామిరెడ్డి కి, పంచాయతీరాజ్ రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూసల రవీంద్ర రెడ్డి కి, రాయదుర్గం నియోజకవర్గము వైఎస్ఆర్సిపి సమన్వయకర్త గౌరవనీయులు మెట్టు గోవిందరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా యందు స్థానం కల్పించినందుకు పార్టీకి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతం చేసేందుకు సేవలు చేసుకుంటూ ఉంటానని పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## మే డే సభను జయప్రదం చేయండి

- కార్మిక సంఘం అధ్యక్షుడు రవికుమార్.



**హిందూపురం మేజర్ న్యూస్:-** కార్మిక దినోత్సవం సందర్భంగా మే 1 వ తారీఖున తూముకుంట పారిశ్రామిక వాడలో ఉదయం 10 గంటలకు ఎస్బిఐ బ్యాంక్ సర్కిల్ నుండి చెక్పోస్ట్ వరకు జరగబోయే ర్యాలీ తదనంతరం బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మిక సంఘం అధ్యక్షుడు రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘాలు అనుబంధ సంఘాలు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి బాబు, ప్రధాన కార్యదర్శి జి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో 990 మార్కులతో
# ఉత్తీర్ణత సాధించిన చందన ప్రియ

- అభినందనలు తెలిపిన టీడీపీ నాయకులు



**హిందూపురం మేజర్ న్యూస్:** - స్థానిక పట్టణంలోని సూగురు టీడీపీ నాయకులు సిద్ధప్ప కుమార్తె చందన ప్రియ ఎల్.ఆర్.జి. కాలేజ్ లో ఇంటర్మీడియట్ 990 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ స్ఫూర్తితో టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు రూ.10000/- లు నగదు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర చేతుల మీదుగా బహుమానంగా అందించి విద్యార్థి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బీవనహళ్లి ఆనంద్, కౌన్సిలర్ సతీష్ కుమార్, టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు శివశంకర్, కిరికెర మాజీ సర్పంచ్ రాము, టీడీపీ నాయకులు ప్రెస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవరలో పాల్గొన్న వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనదుల రమేష్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఊరు చింతల గ్రామంలో మంగళ వారం జరిగిన గ్రామ దేవరలో వైయ స్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనదుల రమేష్ రెడ్డి పాల్గొ న్నారు. అనంతరం ఆయన పెద్దమ్మ అమ్మవారి దేవాలయం చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్డిటిపై బిజెపి కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే ఉద్యమిస్తాం

### – విసికే రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎలాంటి లాభా పేక్ష లేకుండా కరువుకు నిలవమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలన, కుటుంబాల ఆర్థిక అభివృద్ధి, పేదలకు వైద్యం, గ్రామీణ పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇలాంటి ఎన్నో శివ కార్యక్రమాలు పేద ప్రజలకు అందించిన ఆర్డిటి సంస్థకు విదేశాల నుంచి విరాళాలు అందకుండా ఎఫ్ఆర్ సిఏ నిలుపుదల చేసి బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ విమర్శించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద వీసీ కే ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మందల రమేష్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేద ప్రజలకు విద్య, వైద్య, వ్యవసాయం, క్రీడా, గృహ అనేక రంగాలలో ఎనలేని సేవలందించిందని కొనియాడారు. రాష్ట్రములో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అభివృద్ధి చేయలేనంత విధిగా ఆర్డిటి సంస్థ దాదాపుగా 56 సంవత్సరాలనుండి చేసిందని కొనియాడారు. వికలాంగులకు ప్రభుత్వాలు అందించలేని విద్యను ఆర్డిటి అందించిందని, వారి కోసం ప్రతేక స్కూల్స్ ఏర్పాటు చేసి జ్ఞానాన్ని అందించిందని, మహిళా సంఘాల ద్వారా పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి మెరుగుపరుస్తుందన్నారు. ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ ఆర్ సి ఏ (పారిన్ కంట్రిబ్యుషన్ రిన్యూవల్ యాక్ట్ )ను వెంటనే రెన్యువల్ చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్,బొమ్మన్న, బేరిలా రవి,మహాలింగ, మహేష్, రామాంజినేయులు, ఏనుముల కళ్యాణ్, రాజు, యశ్వంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాల కోసం రజక విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2024 -25 పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రభుత్వ పాఠశాలల చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు రజక ఉద్యోగుల, విద్యావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందచేయనున్నట్లు ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కమ్మన్న, జిల్లా అధ్యక్షులు ఎక్కలూరు రంగనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దోగూరు శ్రీహరి, జిల్లా కార్యనిర్వా కార్యదర్శి ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రజక విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివి 450 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివి 480 మార్కులు పైగా వచ్చిన విద్యార్థులకు, ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూపులలో 800 మార్కులు పైగా వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు, ఆర్ట్స్ గ్రూపులలో 700 మార్కులు పైగా వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందచేస్తామని వారు తెలిపారు. మంచి మార్కులు వచ్చిన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రజక కులానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు తమ దరఖాస్తు ను ఈనెల 15 తేదీలోపు విద్యార్థుల మార్కులు జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ఆధారంగా పూర్తి చిరునామా, సెల్ నెంబర్ వివరాలతో తో అడ్రస్సు పి ప్రభాకర్, డోర్ నెంబర్ 1/3/761 రజక నగర్, అనంతపురం చిరునామాకు పంపాలని వారు తెలియజేశారు.

## సేవ్ ఆర్డిటి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని డా కె యస్ ఎ ఆర్ గఫూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో "సేవు ఆర్డీటీ" అనే కార్యక్రమను కళాశాల చైర్మన్ డా కె యస్ అబ్దుల్ రజాక్ గఫూర్ మాట్లాడుతు ఆర్డిటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ 1969 లో చిన్న



చినుకుగా మొదలైన ఈ మహా యజ్ఞం నేడు దాదాపు తెలుగు రాష్ట్ర లలో విస్తరించి పేదల పాలిట సంక్షేమ ప్రధాయినిగా మారింది..ఇక దివ్యాంగుల విషయంలో మా ఆర్డిటి సంస్థ చూపిస్తున్న చొరవ అంతా ఇంతా కాదు మాటలు చాలవు చెప్పడానికి ఇక అనంతపురం గ్రామీణ ప్రాంతాలలో చిన్న జబ్బు చేసిన ముందు గుర్తుకు వచ్చేది ఆర్డిటి హాస్పిటల్ తక్కువ ఖర్చు అంటే వంద రూపాయలు బిల్ అయితే పది రూపాయలు మాత్రమే కట్టాలి.. మెరుగైన వైద్యం కోసం బత్తల పల్లి హాస్పిటల్ ఉంది.ఇక మంచి మార్కులు వచ్చి చదివే స్తోమత లేక పోతే పెద్ద పెద్ద కార్పరేట్ కాలేజ్ లలో చేర్చి సబ్బు నుండి కాలేజ్ హాస్టల్ ఫీ వరకు అంతా ఆర్డిటి సంస్థ భరిస్తుంది..ఇలా ఒకటి కాదు రెండు కాదు అన్ని విషయాల్లో మాతో ఆర్డిటి ఉంది మా అనే గొప్ప సంస్థ ఉంది. భరత్ బాబు కెమిస్ట్రీలేచ్చలర్ ,జీలన్ మేనేజర్, సబ్బేర్ క్లర్క్ తదితరులు విద్యాపాల్గొన్నారు.

## ఫారంపాండ్ పనులను జెసిబిలతో రాత్రిపూట చేస్తున్నారు..

అగళి మేజర్ న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలతో పనులు చేయించకుండా నీటి సంరక్షణకు చేపట్టే పారంపండ్ల పనులను రాత్రి పూట జెసిబి యంత్రాలతో పనులు చేయిస్తూ తెలుగు తమ్ముళ్లు సొమ్ము చేసుకుంటున్నారని హల్లికెర సర్పంచ్ ముద్ద రాజు మండల సర్వసభ్య సమావేశంలో ఉపాధి హామీ అధికారులను నిలదీశాడు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రేణుక కామరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సభ్యులకు చదివి వినిపించారు. ఉపాధి హామీ పథకం టి ఏ గిరీష్ తమ శాఖకు చెందిన ప్రగతి నివేదికలను చదివి వినిపిస్తుండగా హళ్లికె ర సర్పంచ్ ముద్ద రాజు ఉపాధి కూలీల కడుపు కొడుతూ రాత్రిపూట జెసిబి యంత్రాలతో పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని, అధికారం ఉంది కదా అని ఎవరు అడగరని ఉపాధి పనులను జెసిబి లతో చేయించుకుని డబ్బులు డ్రా డ్రా చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ దే అధికారం ఉంది కదా పగటిపూటనే జెసిబి యంత్రాలతో పనులు చేసుకుని బిల్లు లు డ్రా చేసుకోండి అని ఎద్దేవా చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గుర్రన్న పట్టాదారులు మృతి చెందితే వారి వంశస్థులు మ్యూ టేషన్లకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే వన్ బీ లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్ ముద్ద రాజు మాట్లాడుతూ ప్రభుత్వ చౌక ధాన్యపు డీలర్లు తమ ఇంటి వద్ద, వారికి తీరిక ఉన్న సమయంలో రెండు రోజుల్లోనే బియ్యం పంపిణీ చేసి స్టాక్ అయిపోయిందని



చేతులు ఎత్తేస్తున్నారని దీంతో సుమారు ప్రతి డీలరు 50 మంది దాకా ప్రతినెల బియ్యం పంపిణీ చేయలేకపోతున్నారని గుర్రన్నను నిలదీశారు. ప్రతి నెల ప్రతి డీలరు తమ ఇంటి వద్దనే బియ్యం పంపిణీ చేస్తున్నప్పుడు ఎం డి యు ఆపరేటర్లకు వాహనాలు ఎందుకు, వారికి జీతాలు ఎందుకని ప్రశ్నించారు. ఇకపై ఎండియు ఆపరేటర్లచే ప్రతి వీధి వీధికి వెళ్లి రేషన్ లబ్ధిదారులకు నిత్యావసార సరుకులు అందరికీ సక్రమంగా అందేలా త గు చర్యలు తీసుకుంటానని సభ్యులకు గుర్రం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజేంద్ర ప్రసాద్, జెడ్పిటిసి ఉమేష్, ఎంపీపీ రేణుక,డాక్టర్ శివానంద, ఎంఈఓ2 చంద్రశేఖర్ నాయుడు, వెటర్నరీ సిబ్బంది శివకుమార్, పంచాయతి సెక్రటరీలు రమ్య రంగనాథ్ పణి రాజు, సూపర్వైజర్ లీలావతి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకుమార్ ఏవో శేఖర్ నాయక్,సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

### – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రత్న,జిల్లా రవాణా అధికారి కరుణ సాగర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తో పాటు సంబంధిత శాఖ అధికారుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపే వారిమీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేట్టుచెయ్యాలన్నారు.

ప్రమాదాలు తరచుగా జరిగే ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవలని సూచించారు.హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి వాహనాన్ని నడిపే వారిపైన పోలీస్ మరియు రవాణా శాఖ సమన్వయముతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే మోటార్ సైకిల్ వారికి చట్టాల గురించి తెలియ చేయాలన్నారు.

జిల్లా విద్యాధికారి ద్వారా పాఠశాలలకు సంబంధించిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం నిర్వహించే బస్సులను ఖచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. వాహనం వెనక భాగమున సీసీ కెమెరా అమర్చే విధంగా డీఈఓ ద్వారా స్కూల్ యాజమాన్యాలకి ప్రత్యేక ఆదేశాలు జారీచేయాలన్నారు. స్కూల్ పిల్లల తల్లిదండ్రుల చేత సమావేశం నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకునేలా స్కూల్ యజమాన్యంకు తెలియజేయాలన్నారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యంతో మరియు ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలుచేపట్టాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి రహదారి ప్రమాదలు తగ్గించాలన్నారు. సోమందేపల్లి, పాలసముద్రం ప్రాంతంలో బ్లింకింగ్ లైట్లు పనిచేయడం లేదని ,15 రోజుల్లో సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమందేపల్లి జంక్షన్, లేపాక్షి ప్రాంతాల్లో



పార్కింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేపాక్షి, చిలమత్తూరు ప్రాంతంలో హిందూపురం వైపు సిగ్నలింగ్ పనిచేయడం లేదని,జిల్లాలో ద్విచక్ర వాహనాల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నందున యువతకు హెల్మెట్ వాడకంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పెనుకొండ శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహం జంక్షన్ వద్ద లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, సైన్ బోర్డుల ఏర్పాటు మరియు జంక్షన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ అవకాశాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ రత్న మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర రహదారులపై ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించడం ప్రమాదాలను తగ్గించడానికి సంబంధిత విభాగాలతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారుల కూడలిలో ధాబాలు , రెస్టారెంట్లలో అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అన్ని హైవేలకు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఎన్హెచ్ఎఐ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎన్హెచ్ఏ అధికారి భరత్, డిఇఓ క్రిష్టప్ప, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, ఆర్అండ్బి ఎస్సి సంజీవరావు, పంచాయతీరాజ్ శాఖ మురళీమోహన్, ఆర్టీసీ జనరల్ మేనేజర్ మధుసూదన్ లతో పాటు జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ , రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ సంస్థ.. ఓ కల్పతరువు

### – తక్షణం ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలి

### – ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ్ డిమాండ్

మడకశిర మేజర్ న్యూస్ : కరువు జిల్లా అనంతపురానికే కాకుండా ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణలోని అనేక గ్రామాలకు ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఓ కల్పతరువు వంటిదని ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్డీటీకి ఒక మతం, ఒక ప్రాంతం అనేది లేదన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా పేదల అభ్యున్నతి కోసం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అహర్నిశలు కృషి



చేస్తోందని చెప్పారు. ఐదున్నర దశాబ్ధాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డీటీ నేడు ప్రమాదంలో ఉందన్నారు.. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించకపోవడంతో ఆర్డీటీపై ఆధారపడిన ఎంతో మంది జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్డీటీ సేవలు సజావుగా సాగేలా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ్ విజ్ఞప్తి చేశారు.



## సమస్యలను పరిష్కరించాలి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,: ఎండ తీవ్రతో ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ కార్మికులు పోరాటంతో సాధించుకున్న మధ్యాహ్నం వరకు పని విధానం సిఐటియు ఆధ్వర్యంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ ముందుర కార్మికుల సమస్యల పైన బేటాయించి ధర్నా చేసిన మున్సిపల్ కార్మికులులి , ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శులు ముత్తుజ, వెంకటనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏటీఎం నాగరాజు, నాగభూషణం, వారు మాట్లాడుతూలి. సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని నగరపాలక సంస్థకు కమిషనర్లు మారుతున్నారు గాని సమస్యలు పరిష్కారం కానందున మున్సిపల్ కార్మికులు అనేక సమస్యల ఇబ్బందులకు గురి కావడం జరుగుతున్నది నగరపాలక సంస్థకు ఆదాయం సమకూరుస్తున్నటువంటి మున్సిపల్ కార్మికుల శ్రమణి మేము గుర్తిస్తూలి రేపు నెల రెండో తారీకు జరిగే చర్చల్లో సమస్యలన్నీ పరిష్కారం లిదిశగా నడుద్దామని హామీ ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ , రెగ్యులర్ కార్మికుల నగర అధ్యక్షులు ఎల్లు ముత్తురాజు , నగర అధ్యక్ష కార్యదర్శులు బండారి ఎరి స్వామి, సాకే తిరుమలేష్, నగర ఉపాధ్యక్షులు శశింద్ర కుమార్, నగర ట్రెజరర్ లక్ష్మీనరసమ్మ, మరియమ్మ , హిమాంబి, గంగా లక్ష్మి, నాగేంద్ర , పుల్లన్న, బంగ్లా రాఘవేంద్రప్రసాద్, ప్రభాకర్, జయరాం, పెన్నా, కమల్, నారాయణస్వామి, తదితర కార్మికులందరూ పాల్గొనడం జరిగినది.

## గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

### - జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని గుత్తి మండలంలో ఉన్న గొల్లల దొడ్డి గిరిజన గురుకుల కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సీసీ గ్రూపులలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు మే 18 వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 -25 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి చదివిన గిరిజన విద్యార్థులు, ఇతర కులాల విద్యార్థులు నుంచి విద్యార్థులు మే నెల 18వ తేదీ లోపు దరఖాస్ చేసుకోవాలని ఆయన తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ గ్రూపులలో ఒక్కో గ్రూపుకు 40 సీట్లు ఖాళీలు ఉంటాయని, ఇందులో గిరిజన విద్యార్థులకు 36 సీట్లు, ఎస్సీ విద్యార్థులకు ఒకటి, బీసీ విద్యార్థులకు ఒకటి, ఓసి విద్యార్థులకు ఒకటి, దివ్యాంగ విద్యార్థులకు ఒక సీటు చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన గిరిజన బాలుర విద్యార్థులు హెచ్ టీ టిపిఎస్. టిడబ్ల్యూఆర్ఈఐర్ ఎస్ఈటి. ఏపీసిఎఫ్ఎస్.ఇన్ లో మే 18వ తేదీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం సెల్ నెం. 9885369079, అని 8978239363, 8341603090కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఉగ్రవాద దోషులను కఠినంగా శిక్షించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడి ని నిరసిస్తూ నగరంలోని 49 వ డివిజన్ ఇందిరానగర్ లో సిపిఎం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు .ఈ శాంతి ర్యాలీలో కాలనీవాసులు శివారెడ్డి,రాము, సావిత్రి ,ముస్తఫా ,చాంద్ బాషా ,మా భాష తదితరులు మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి ని భారత దేశ పౌరులు ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఇలాంటి ఉగ్రదాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. దేశంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి,అవాజ్ వలీ, ప్రకాష్, చంద్రిక ,అశ్విని, యాసీన్ ,రహంతుల్లా, సిద్ధికి, ఇంతియాజ్,హసీబ్,సాలెహా, ఖాసీం,రాఘవ తదితరులు పాల్గొన్నారు.







## వివాహానికి ఆర్థిక సహాయం..

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన కళావతి కుమారుడు అంజి వివాహనంకు వైయస్సార్ సీపీ యువ నాయకుడు నాగులగుడ్డం వెంకట రమణ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు వివాహానికి ఆర్థిక సహాయం అందించే అవకాశం దేవుడు నాకు కల్పించడం సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురిబాబు,గుజ్జల రమేష్ , అంజి,పెన్నోబులేసు, శివ,రమణ, కన్నా, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం...శింగనమల మండల పరిధిలోని చిన్నజలాల పురం గ్రామానికి చెందిన నాగముని కుమారుడు ఎం.అంజన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న నాగులగుడ్డం గ్రామానికి చెందిన వైయస్సార్ సీపీ నాయకుడు దాసరి వెంకటరమణ అంజన్ కుమార్ కు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దన్న,లక్షుమన్న, నాగులగుడ్డం ఆది,చిన్న ఎర్రప్ప,మల్లి, ప్రభాకర్, ద్యానిమేల్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

### - న్యాయమైన డిమాండ్ పరిష్కరించండి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన ఆరేళ్లు గా తాము విధులు నిర్వహిస్తున్నామని తమకు జీతభత్యాలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఆరేళ్ల సర్వీసు పూర్తయిన రెగ్యులరైజ్ చేసేందుకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామీణ స్థాయిలో వైద్యాన్ని చేరువ చేసిన తమకు అనేక ఇబ్బందులు పడుతున్న అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులకు కూడా తాము విన్నపాలు చేశామన్నారు. కానీ తమ సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం



చేస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవ చూపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇన్సెంటివ్స్ అందించడంలో కూడా తమకు న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు న్యాయం చేయాలన్నారు.

## ప్రమాదవశాత్తు కింద పడి కార్మికుడికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మార్కెట్ యార్డ్ లో ప్రమాదవశాత్తు కింద పడి నాగరాజు అనే కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఒక్కసారిగా కళ్ళు తిరిగి ప్రమాదవశాత్తు కింది పడటంతో అతని తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని తోటి కార్మికులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ద్వీచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

### - యువకుడికి తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని సంగమేశ్వర సర్కిల్లో ద్వీచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో ఇటుకలపల్లికి చెందిన కిరణ్ కుమార్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన యువకుడిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ద్వీచక్ర వాహనంలో వెళ్తుండగా ఒకసారిగా కారు పక్కకు తిప్పడంతో ద్వీచక్ర వాహనాన్ని ఢీకొనడగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన యువకుడిని ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిని కలిసిన భైరవ ప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ ను మంగళగిరి నందు కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ప్రసాదం అందజేశారు. ఈ సంధర్బంగా కదిరి ప్రాంతంలో ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, యోగి వేమన సమాధి, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను ఉందని, కదిరి ప్రాంతం పర్యాటకంగా అభివృ ద్ధికి కృషి చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తలుపుల, నల్లచెరువు మండల కన్వనర్లు జయవర్ధన్,రవికుమార్, అంజిబాబు పాల్గొ న్నారు.